పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మర్రిగూడ



మండలంలోని యరగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1998-1999 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ సిల్వర్‌జూబ్లీ ఆత్మీయ సమ్మేళన కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఒకరి నొకరు తమ కుటుంబాల బాగోగులు తెలుసుకొని, ఆనాటి మధురస్మృతులకు గుర్తు చేసుకుని ఆనంద క్షణాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు జమ్ముల వెంకటేష్,సిద్దాపురం జంగయ్య,జైపాల్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చండూరు

మండల పరిధిలోని అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి ఉచిత విద్యుత్ అమలులో భాగంగా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించే గృహ విద్యుత్ వినియోగదారులు ఈ పథకానికి అర్హులని, చండూరు ఏఈ వి. శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకానికి కావాల్సిన పత్రాలు తెల్లరేషన్ కార్డు నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, మొబైల్ నెంబర్,ప్రజా పాలన అప్లికేషన్ నెంబర్, సర్వీసు కనెక్షన్ నెంబర్ల పత్రాలను మా విద్యుత్ సిబ్బందికి కానీ, చండూరు విద్యుత్ కార్యాలయంలో ఫిబ్రవరి 15 వ తేదీలోపు ఇవ్వాలని కోరారు.

కమ్యూనిస్టు కార్యకర్తగా కడవరకు నిలబడ్డ బలరాం

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) నాయకులు శీలా బలరాం (92) అకాల మరణం పార్టీకి తీరనిలోటని, ఆయన కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా నిలబడ్డాడని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు తెలిపారు.ఆయన చిట్యాలలో ఆదివారం బలరాం మృతదేహంపై ఎర్రజెండా కప్పి, పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం పని చేసే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా కడవరకు బలరాం నిలిచారని కొనియాడారు.వట్టిమర్తి గ్రామంలో అమరజీవి నర్రా రాఘవరెడ్డి సలహా మేరకు సీపీఐ(ఎం) బలోపేతానికి బలరాం చేసిన కృషి మరువలేనిదన్నారు.ఆయనతో పాటు ఆయన సోదరుడు శీలా రాజయ్య తదితర కుటుంబసభ్యులను సీపీఐ(ఎం) నాయకులుగా, సానుభూతి పరులుగా నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు.అనంతరం బలరాం కుటుంబసభ్యులను సీతారాములు ఓదార్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సీనియర్ నాయకులు రాచమళ్ళ రాంచంద్రం, మండల నాయకులు రాచకొండ శ్యాంసుందర్, శీలా రాజయ్య, చిట్యాల సింగిల్ విండో మాజీ చైర్మెన్ నర్రా మోహన్ రెడ్డి, సీపీఐ(ఎం) నాయకులు నారబోయిన శ్రీనివాసులు, బూరుగు విజయకుమార్, చింతపల్లి కృష్ణయ్య,సిరిపంగి యాదయ్య, రమేష్, పర్నె లక్ష్మమ్మ, మహేష్ పాల్గొన్నారు.

16న భవన నిర్మాణ కార్మికుల పని బంద్

- అడ్డాలలో కరపత్రాలు పంపిణీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఫిబ్రవరి 16న భవన నిర్మాణ కార్మికుల పనిబందును జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఆదివారం భవననిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిఈఓ ఆఫీసు దగ్గర గల భవన నిర్మాణ కార్మికుల భాస్కర్ టాకీస్ అడ్డాలో కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక హక్కులను హరించి వేస్తుందని విమర్శించారు.1996 సంక్షేమ చట్టాన్ని రద్దుచేసి రాష్ట్రాలకు పూర్తి అధికారాలు ఇచ్చి వెల్ఫేర్ బోర్డుల ద్వారా వసూలైన సెస్‌లను వారి ఇష్టం వచ్చిన విధంగా బెనిఫిట్స్ ఇచ్చేలా వివిధ రకాల పేర్లు పెట్టుకునేలా అవకాశం కల్పించారు. దీనిద్వారా బోర్డులో ఉన్న నిధులు పక్కదారి పట్టి ఇతర పథకాలకు అక్రమంగా నిధులు మళ్లించడం ద్వారా నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో భాగంగా పెద్దగడియారం సెంటర్‌లో కార్మిక సంఘాల బహిరంగ సభకు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాపీ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షుడు సాగర్ల మల్లయ్య,సీఐటీయూ,ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, బీఆర్టీయూ సంఘాల నాయకులు రేవెల్లి యాదయ్య, పోతపాక సహదేవులు, ఉంగరాల సైదులు, దాసరి నరసింహ, సలివోజు విష్ణుమూర్తి, గోపగోని నరసింహ, కమ్మంపాటి జానయ్య, బొజ్జ నాగరాజు, ఉడుత వెంకన్న యాదవ్, సుశీల, వెంకటమ్మ, యాదమ్మ అండాలు ,అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఉపాధినిచ్చే ఆర్థిక కార్యక్రమాలు చేపట్టాలి

- రెండు నెలల్లో గృహలక్ష్మి
- 15 రోజుల్లో రూ.500కే గ్యాస్ పథకం
- కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



మహిళలు కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఉపాధి నిచ్చే ఆర్థిక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మహిళలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వివిధవృత్తులతో రూపొందించిన చేతి ఉత్పత్తుల శిక్షణ ప్రదర్శనను ప్రారంభించి మాట్లాడారు.ప్రస్తుత పరిస్థితుల్లో పురుషుల సంపాదన ఒక్కటే కుటుంబానికి సరిపోదని, అందువల్ల మహిళలు ఆదాయం ఇచ్చే ఉపాధి కార్యక్రమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు.పేదలకు చేదోడుగా నిలిచి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లాలో వివిధ వృత్తులతో ఉత్పత్తుల తయారీలో వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేసే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకుల కోసం అన్ని రకాల శిక్షణ కార్యక్రమాలను ఇచ్చి వారిలో నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు 30 కోట్ల రూపాయలతో నైపుణ్యాల అభివృద్ధికి సంబంధించిన పనులకు ఇటీవలే శ్రీకారం చుట్టారన్నారు.నియోజకవర్గంతో పాటు, జిల్లాలోని మహిళలందరికీ ప్రత్యేకించి స్వయం సహాయక మహిళలకు వివిధ వస్తువుల తయారీలో నైపుణ్య అభివృద్ధితో తనతో పాటు, ప్రభుత్వపరంగా, అలాగే దాతల సహకారంతో ఆదాయం వచ్చే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వ్యవసాయ వృత్తులతో టీకప్పులు తయారుచేసే మిషన్‌కు అవసరమైన రూ.15 లక్షల తన సొంత నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.టీటీడీసీలో ఏర్పాటుచేసిన ప్రదర్శనలో వివిధ వృత్తులతో మహిళలు తయారుచేసిన సుమారు 20 రకాల వస్తువులు ప్రదర్శనలో ఉంచారన్నారు. ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం కింద ఇప్పటివరకు 17 కోట్ల మంది ప్రయాణించారన్నారు.రెండు నెలల్లో గృహలక్ష్మి పథకాన్ని అమలులోకి రానుందని, మరో 10,15 రోజుల్లో రూ.500 ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్ల పథకం తీసుకురానున్నమని తెలిపారు. మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్సీ,ఎస్టీ విద్యార్థినిలకు కొత్త కోర్సులను నేర్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ మహిళలందరూ స్వయంగా ఆర్థిక కార్యక్రమాలు చేసుకున్నప్పుడే స్వయం సమృద్ధి సాధిస్తారని అన్నారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక బృందాల కార్యక్రమాలను చురుకుగా, నిర్వహిస్తున్నామని అయితే ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, డీఆర్డీఏ పీడీ కాళిందిని, ఆర్డీఓ రవి, మెప్మా పీడీ తదితరులు పాల్గొన్నారు.

చండూరు వాగు నుండి ఇసుక అక్రమరవాణా

- దొడ్డి దారిన ట్రాక్టర్లతో ఇసుక తరలింపు
- పోలీస్‌స్టేషన్‌కు సమీపంలోనే ఇసుక దందా
- చండూరువాగును లూటీ చేస్తున్న ఇసుకాసురులు

నవతెలంగాణ-చండూరు



చండూరు వాగు నుంచి కొంతకాలంగా ఇసుక అక్రమ తరలింపు జరుగుతోంది.దొడ్డి దారిన కొందరు ఇసుకసురులు ట్రాక్టర్లతో యథేచ్ఛగా ఇసుకను తరలించుకుని వెళ్తున్నారు. ఇదంతా కూడా పోలీస్‌స్టేషన్‌కు సమీపంలోనే జరుగుతుండడం గమనార్హం. మూడు, నాలుగు రోజుల నుంచి పగలు రేయి అనే తేడా లేకుండా అడ్డగోలుగా ట్రాక్టర్లు నడిచాయని స్థానికులు చెబుతున్నారు. శిరిదేపల్లికి వెళ్లే మార్గంలోని ఆశ్రమం ముందు భాగంలో ఉన్న డొంక మార్గంలో ఇసుక ట్రాక్టర్లు వాగులోకి వెళ్తున్నాయి. నిజానికి చండూరు వాగును అధికారులు రీచ్‌గా గుర్తించలేదు. నిబంధనల ప్రకారం రీచ్ లు ఉన్న చోట నుంచి ఇసుక తరలించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ఎలాంటి రీచ్ లేక పోయిన సరే అడ్డగోలుగా ఇసుక తరలింపు జరుగుతుంది. మామూలు రోజుల్లో అనుమతుల ముసుగులో ట్రాక్టర్ యజమానులు ఇసుకను తరలించుకు వెళు తున్నారు. కొందరు తెలివిగా డంపింగ్ లు ఏర్పాటు చేసి ఇసుకను అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు.

ఇసుక మాఫియా...

పలుచోట్ల స్థానికంగా ఇసుక డంపింగ్లు ఉండడం గమనార్హం.ఇంత జరుగుతున్న ఇసుక అక్రమ రవాణా పైన చర్యలు ఉండకపోవడం పట్ల ప్రజలు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంలో స్థానిక చోటామోటా నాయకులు ఉన్నట్లుగా సమాచారం. ఇసుక అక్రమ రవాణా విషయం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వరకు వెళ్లలేదని సమాచారం. ఇకనైనా ఆయన ఈ ఇసుకాసురుల పట్ల ఎలా వ్యవహరిస్తారు?ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.



కేసులు నమోదు చేస్తున్నాం
చండూరు ఎస్సై ఉప్పు సురేష్

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేస్తున్నాం. ఇటీవల ఓ వ్యక్తిపైకే నమోదు చేసాం. ఆన్లైన్ టాక్టర్లను కూడా చెక్ చేస్తున్నాం.చట్టానికి విరుద్ధంగా పాల్పడినట్లయితే వారిపై వాల్టా చట్టం ఏర్పాటు చేస్తాం, ఇసుక కొట్టినట్లయితే మాకు సమాచారం ఇవ్వండి, వారిపై చర్యలు తీసుకుంటాం. ఇసుక ట్రాక్టర్ల యజమానులపై పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తాం.

భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ ఫిబ్రవరి 16 న జరిపే గ్రామీణ భారత్‌బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండలకేంద్రంలో ఆదివారం ఆయన సీఐటీయూ, వివిధ ప్రజాసంఘాల నాయకులతో కలిసి దేశ వ్యాప్త గ్రామీణ బంద్ (సమ్మె) గోడపత్రికలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను, సిఐటియు నాయకులు రాచకొండ శ్యాం సుందర్, రుద్రవరం మహేష్, కడగంచి నర్సింహా, ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఐతరాజు గోపాల్, శ్రీను, దేశబోయిన లింగస్వామి, చంద్రమౌళి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన గుడిపాటి సుజాత అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.ఆదివారం బీజీఆర్ ఫౌండేషన్ చైర్మన్ బచుపల్లి గంగాధర్ రావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రూ 10వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గొడ్డిటి సైదులు, మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను, మాజీ వార్డు సభ్యులు పోలగోని రాములు, ఎస్సీ సెల్ నాయకులు బొల్లెద్దు లక్ష్మయ్య, తుమ్మలనగేశ్, కందికంటి యల్లయ్య, పైళ్ళ సైదులు, గొడ్డిటి క్రిష్ణ, బీజీఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

ఇటీవల కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన పుట్ట రేణుక అనారోగ్యంతో మృతి చెందారు.మృతురాలి భర్త కృష్ణయ్య కు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నుండి రూ. 6,71,198 చెక్కును స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబంనకు లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రత కల్పిస్తుందన్నారు.సంపాదించే వ్యక్తి ఏ కారణం చేత అయిన చనిపోతే కుటుంబానికి అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ డీజీఎం నరేందర్, బ్రాంచ్ మేనేజర్ రాజిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ రాజేష్, ఏజెంట్ అశోక్, ఎగ్జిక్యూటివ్స్ విక్రమ్, భాస్కర్, వెంకటేశ్వర్లు, మాధవి, డెవలప్మెంట్ ఆఫీసర్స్ పులివెందుల శ్రీనివాస్, మాధవరెడ్డి, సైదులు, మోతిలాల్ పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరిస్తా

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపల్ పరిధిలోని ఉరుమడ్ల రోడ్డులో నూతనంగా నిర్మిస్తున్న మసీదు దగ్గర డ్రయినేజీ సమస్య ఉన్నదని మైనార్టీ నాయకులు ఆదివారం మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి దృష్టికి తీసుకురాగా చైర్మన్ వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి పరిశీలించి డ్రయినేజీని నిర్మించి మసీద్ లోపటికి వెళ్లే దారిలో డ్రయినేజీ మీద స్లాబ్ ను వేయిస్తానని మైనార్టీ నాయకులకు హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రేముడాల లింగస్వామి, బెల్లి సత్తయ్య, కో ఆప్షన్ సభ్యులు జమీరోద్దీన్, ఎండి.ముబీన్, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-డిండి

డిండి మండల కేంద్రంలో ఆదివారం సింగ జోగి ముత్తమ్మ మరణించడంతో ఆమె కుటుంబానికి డిండి మండల కేంద్రంలోని యువత చేయూత ఆర్గనైజేషన్ వారు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్ గౌడ్, నూకం వెంకటేష్, అబ్దుల్ ఖయ్యుమ్, పులిజాల రమేష్, బోల్లే శైలెష్, పోలం లక్ష్మణ్, పోషాలు, చెన్నయ్య, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-నకిరేకల్



రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆరోగ్యమిత్రల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య మిత్రుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశమును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిరియాదయ్య, నల్లగొండ, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గోలి నాగరాజు, శత్రు నాయక్ మాట్లాడుతూ ఆరోగ్య మిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడరు కల్పించాలని,కనీస వేతనము రూ. 35 వేలతో పాటు టి.ఏ., డి.ఏ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగికి ప్రభుత్వం రూ .50 లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు మేడ గోవర్ధన్, రాష్ట్ర కమిటీ సభ్యులు అలుగుబెల్లి గోవిందు రెడ్డి, కంచర్ల నరేష్ కుమార్, ఆరోగ్య మిత్రలు చెరుకు మల్లయ్య, దండంపల్లి సైదులు, రమణ తదితరులు ఉన్నారు.

రాబోయే కాలంలో మరొక పుణ్యక్షేత్రంగా అభివృద్ధి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



రాబోయేకాలంలో మరో పుణ్యక్షేత్రంగా అభయాంజనేయ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పాతబస్తీలో నూతనంగా ప్రతిష్టాపన చేసిన అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మాట్లాడారు.విగ్రహదాతగా తాను ఉన్నందుకు సంతోషంగా ఉందన్నారు.రూ.15 లక్షల మున్సిపాలిటీ నిధులు, రూ.25 లక్షల ఎమ్మెల్యే నిధులతో, అవే కాకుండా మరో రూ.50 లక్షలతో ఘాట్‌రోడ్డు నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి దాతలు కూడా చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. సకాలంలోనే పనులను పూర్తి చేసి ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని, రాష్ట్రంలోని నలుమూలల ప్రజలు నల్లగొండకు వచ్చి స్వామివారిని దర్శించుకునేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కమిటీని అభినందించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ హరిచందన దాసరి, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మున్సిపల్‌చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మెన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, కాంగ్రెస్‌పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ బహిరంగ సభను పార్టీల కతీతంగా బహిష్కరించండి

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-చండూరు



జిల్లా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టటానికే కేసీఆర్ నల్లగొండలో సభ పెడుతున్నారని,ఈ సభను పార్టీలకతీతంగా బహిష్కరించాలని మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం చండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డితో అంటకాగి కేఆర్ఎంబీపై సంతకం పెట్టి కేంద్రానికి అప్పజెప్పింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు నైతిక విలువలు ఉంటే వెంటనే రాజకీయాల నుంచి విరమించుకోవాలని సూచించారు. 2014లో ముఖ్యమంత్రి హెూదాలో ఎస్ఎల్బీసీని కుర్చీ వేసుకుని పూర్తిచేస్తా అనిచెప్పి ఈ ప్రాంత ప్రజలను మోసం చేసారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పల్లె వెంకన్న, మున్సిపల్ వైస్‌చైర్మెన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కలిమికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేష్, బీమానపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చలో నల్లగొండ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించి తెలం గాణకు తీరనిఅన్యాయం చేసినందున మళ్లీ మన నీళ్ల కోసం మనం పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని బీఆర్ఎస్ యూత్ నాయకులు టి.నాగరాజురెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఈనెల 13 తారీకున బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చలో నల్లగొండ కార్యక్రమం సందర్భంగా భారీ బహిరంగసభ నిర్వహిస్తున్నామని, దీనికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు విచ్చేయుచున్నారు. నల్గొండ కేంద్రంలో ఈ భారీ బహిరంగ సభకు తెలంగాణ రైతు సంఘాలు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వైద్య చికిత్స కోసం ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణానికి చెందిన ఫసియొద్దిన్ కూతురు అయేషా ఫాతిమా (14నెలలు) బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతోంది.చికిత్సకు డబ్బులు లేక ఇబ్బందిపడుతున్న వారు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌ను సంప్రదించారు. ఆదివారం ఫౌండేషన్ ప్రతినిధులు పాప చికిత్స కోసం రూ. 22 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కృష్ణప్రసాద్, మిస్కిన్, ముజీద్, ఫయాజ్, అజీమ్, వెంకటప్రసాద్, హరిప్రసాద్, శ్రీధర్, శ్రీను, సతీష్, నరేందర్, ప్రసాద్, కిరణ్, సతీష్, సోమన్న, హరిప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, శేషగిరి, అశ్విన్, నాగాచారి పాల్గొన్నారు.

సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా వేణు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ఆవులవేణు ఆదివారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆవుల వేణు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి, ఎమ్మెల్యే వేముల వీరేశంకు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డికి, పోలమోని రామకృష్ణయాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రిని కలిసిన పలువురు కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం వివేరాహోటల్‌లో రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.మంత్రిని కలిసిన వారిలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కౌన్సిలర్లు , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన మోత్కుపల్లి మైసమ్మ ఇటీవల మృతి చెందారు .ఆయన కుటుంబానికి జైభీమ్ యూత్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్‌కుమార్, అధ్యక్షులు నవీన్‌కుమార్, ఉపాధ్యక్షులు భూపతి మహేష్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవీందర్, భూపతి బాలకిషన్, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు మోత్కుపల్లి భానుచందర్, తాళ్లపల్లి సిద్ధులు, తాళ్లపల్లి శివాజీ, భూపతి సూర్య, తాళ్లపల్లి భరత్‌కుమార్, సభ్యులు భూపతి మహేందర్, భూపతి దుర్గేష్, తాటికాయల సిద్ధులు, మోత్కుపల్లి ఈశ్వర్ ఇతరులు పాల్గొన్నారు.

వాసవి మాతకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని నకిరేకల్‌లోని వైశ్య భవన్‌లో ఆర్యవైశ్య మహిళా , పట్టణ, మండల, యువజన సంఘం, వాసవి కపుల్స్‌క్లబ్, వాసవిక్లబ్, వాసవి వనిత క్లబ్ వారు వాసవి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సోమా కృష్ణవేణి, వీర్లపాటి నరసింహారావు వీణ, బెల్దే శ్రీనివాస్ స్వరూప, గుండా కరుణా నరేందర్, ఉప్పల శివ కృష్ణ, వాడకట్టు రాధిక, గుడిపాటి రవి, కందగట్ల భవాని, గుడిపాటి రవి, వజ్రపు సంతోష్ కుమార్, ఉప్పల వెంకటరమణ, దేవరశెట్టి సత్యనారాయణ, శివ కోటి ఆంజనేయులు, ఉప్పల సంతోష్ కుమార్, ఉప్పల రమేష్, గుండా వెంకటయ్య, మీలా సత్యనారాయణ, గజ్జల ప్రకాశం, దాచేపల్లి శ్రీనివాసు, వెంకన్న, పబ్బతి వెంకన్న, బెల్దే కల్పన, చందా కృష్ణయ్య విజయలక్ష్మి, వీర్లపాటి శ్రీనివాసు, కోటగిరి శ్రీనివాసు, వీర్లపాటి సంధ్య, మీలా రమ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
సోమవారం | ఫిబ్రవరి 12. 2024 | www.navatelangana.com

బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆహ్వానం

నవతెలంగాణ-తిరుమలగిరి



మాలిపురంలో జరిగే బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా వేడుకలకు హాజరు కావాలని కోరుతూ మాజీ మంత్రివర్యులు ప్రస్తుత సూర్యాపేట శాసనసభ్యులు, గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ లకు ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మండల గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్, ఆరో వార్డు కౌన్సిలర్ కుదురుపాక శ్రీలత రాములు, జంపాల వెంకన్న, మోడపు వీరన్న, ఏల శీను ,మూల వీరన్న, పోతరాజు పరశురాములు మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నల్లాని సందీప్‌రావును పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మద్దిరాల



మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లాని పాపారావు ఇటీవల అనారోగ్యంతో మరణించారు.మృతుని కుటుంబసభ్యులు నల్లాని సందీప్ ను ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల వెంకన్న యాదవ్ పరామర్శించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ మద్దిరాల మండల నాయకులు వల్లపురమేష్, కుజ ఎల్లేష్, పసుల అశోక్, గణేష్, మహేష్, వరుణ్ ఉన్నారు.

ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ధనియాకుల గురవయ్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు ధనియాకుల గురవయ్య అని, ఆయన స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వీఎన్‌భవన్‌లో జరిగిన ధనియాకుల గురువయ్య 25వ వర్థంతి సభలో ఆయన మాట్లాడారు.1999 ఫిబ్రవరి 11న ఉదయం 6 గంటలకు సూర్యాపేట పట్టణంలో రైతుల సమస్యపై ఒక కరెంటు ఆఫీసర్‌తో మాట్లాడడానికి వస్తున్న ప్రజల మనిషి,నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న గురువయ్యను కాంగ్రెస్ నరహంతకులు మాటుగాసి హత్య చేశారన్నారు.నిత్యం ప్రజల గురించి ఆలోచించే మహానుభావుడు గురవయ్యని తన జీవితం మొత్తం పేద ప్రజలకు అంకితం చేశాడన్నారు.సామాన్య కార్యకర్తగా జీవితం ప్రారంభించిన గురవయ్య అంచెలంచెలుగా ఎదిగి సూర్యాపేట, తుంగతుర్తి ఉమ్మడి నియోజకవర్గాల కార్యదర్శిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా కమిటీ సభ్యుడిగా, రైతు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నేతగా ఎదిగారన్నారు. నాగులపాటి అన్నారం, పెనపహాడ్ మండలంలో సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులను గెలిపించుకోవడంలో కీలకపాత్ర పోషించారన్నారు.పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించి వారి హృదయాలను గెలిచారన్నారు.గురువయ్యను చంపినా ఆయన ఆశయాలను చంపలేరన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు,జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, వేల్పుల వెంకన్న,జ్యోతి, మేకనబోయిన శేఖర్, సైదమ్మ,ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి యాతాకుల ప్రవీణ్,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చినపంగి నర్సయ్య పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త గ్రామీణబంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్



కేంద్రంలోని5 మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక, విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త గ్రామీణబంద్‌ను జయప్రదం చేయాలని పీవైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్గొండ నాగయ్య, డి.రవి కోరారు. మండలపరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో ఆదివారం ఆ సంఘం జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలోఆ సంఘం జిల్లా నాయకులు బండి రవి, మున్న అశోక్, సురేష్, గిరిబాబు, గణేష్, సుందరయ్య, నాగరాజు, బ్రహ్మం, అనంతరామయ్య, నరేష్, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అబాకస్‌లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-అర్వపల్లి



జనగాంలోని సాన్‌మారియా హైస్కూల్‌లో ఆదివారం నిర్వహించిన జోనల్ లెవెల్ అబాకస్ కాంపిటీషన్‌లో మండలకేంద్రంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో సీనియర్ లెవెల్ లో నోముల మధుశ్రీ మొదటి ప్రైజ్‌ను జూనియర్ లెవెల్‌లో జేర్రిపోతుల మేఘనకు రెండో బహుమతి లభించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్ పోటీలో పాల్గొన్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ పులిజాల వేణుగోపాలరావు, ప్రధానోపాధ్యాయులు అనంతోజీ వీరాచారి, సాన మరియా కరస్పాండెంట్ అబాకస్,మేనేజర్ ప్రమోద్‌కుమార్,ప్రశాంత్, ఉపాధ్యాయ బృందం కార్యదర్శి మొగుళ్ల మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మూత్రశాలలకు నోచని మండల చౌరస్తా

- దశాబ్దాలు గడిచిన అమలుకు నోచుకోని వైనం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రం ఒకవైపు హైదరాబాద్,ఖమ్మం, జనగాం సూర్యాపేటకు మధ్యన కేంద్రంగా ఉంటూ నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రదేశంలో కనీసం ప్రయాణికులకు మూత్రశాలలు లేక నానా అవస్థలు పడుతున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లంల యాదగిరి ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వాణిజ్యపరంగా తిరుమలగిరి ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.ఈ ప్రాంతానికి నిత్యం వేలాదిమంది ప్రజలు రావడం, పోవడం జరుగుతోందన్నారు.కానీ అంతా మంచి అభివృద్ధి చెందిన తిరుమలగిరి క్రాస్‌రోడ్‌లో కనీసం ప్రయాణికులకు మూత్రశాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.ఇక ఆడవారి పరిస్థితి చెప్పలేని తరంగా ఉందన్నారు. ప్రజల సౌకర్యార్థం తక్షణమే మున్సిపాలిటీ చౌరస్తాలో మూత్రశాలలు నిర్మించి. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, కనుక అశోక్, ఎల్లంల కొమురెల్లి,ఎండి ఇక్బాల్,సుంచు సత్తయ్య నాగులగాని మల్లయ్య, ముత్యాల యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాగారం

నాగారం మండలపరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన సయ్యద్ మోసిన్ ఇటీవల అకాల మరణం చెందగా ఆదివారం పదోతరగతి మిత్రులు మృతుని కుటుంబాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు రూ.26 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో దూదిగాని నరేష్, గోడిశాల వీరేందర్,బండి ఉపేందర్, మొగుళ్ళ శోభన్, మెడబోయిన ఉపేందర్,కసిర బోయిన సతీష్, కొరివి సోమన్న, పేరాల సత్యసాగర్,ఎలా నాగరాజు, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘం డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగ సంఘం డివిజన్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు.ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న వెంకటేశ్వరరావు,పడిగిరి పుల్లయ్య,సునీల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ డివిజన్ నూతన కమిటీలో డివిజన్ అధ్యక్షుడిగా ఎస్‌కె జానీమియా,ప్రధాన కార్యదర్శిగా రాపర్తి అరుణ,కోశాధికారిగా పావనీ,ఉపాధ్యక్షుడిగా ఎస్ కె బందగి,జాయింట్ సెక్రెటరీగా రాంబాయమ్మ, నాగమణి,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రోశయ్య,పబ్లిక్ సెక్రెటరీగా ఎస్‌కె అన్వర్,కార్యాలయ సెక్రెటరీగా రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు జానిమియా, ప్రధాన కార్యదర్శి అరుణ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన జిల్లా సంఘం వారికి తోటి ఉద్యోగస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగ సంఘం సభ్యులతో మమేకమై సమిష్టిగా సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

నాగారం సర్కిల్ సీఐగా రఘువీరారెడ్డి

నవతెలంగాణ-నాగారం

నాగారం సర్కిల్ నూతన సీఐగా ఈ రఘువీరారెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో మల్టీ జోన్ 2 సీఐడీ పనిచేసి బదిలీపై నాగారం వచ్చారు.ఇక్కడ పనిచేసిన శివశంకర్ హైదరాబాద్ మల్టీ జోన్ టు హెడ్ క్వార్టర్‌కు బదిలీ అయ్యారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-చివ్వెంల



మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామంలో ఆదివారం డీసీసీ జనరల్ సెక్రెటరీ మోగదాల లక్ష్మణ్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుండి దోనేటి పిచ్చయ్య, మేడబోయిన భిక్షం,అంబటి లింగయ్య,పెద్ద లింగయ్య, పల్లేటి నాగయ్య, దోనేటి సైదులు, మెడబోయిన శివశంకర్, దోనేటి కార్తీక్, బీఎస్పీ నుండి చింతల వెంకటయ్యతో పాటు మరి కొంతమంది కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు.వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు ముదిరాజ్,మాజీ అధ్యక్షులు చింతలనర్సయ్య, వార్డు సభ్యులు గుడిసెరామకృష్ణ, ఉపాధ్యక్షులు మామిడి ఎల్లయ్య, కార్యదర్శి జనార్థన్, గ్రామ యూత్ అధ్యక్షులు పల్లెటూరు వీరబ్రహ్మం,నాయకులు గుడిసె భిక్షం, సైదులు,గుడిసె నర్సింహారావు, దాసరి లింగయ్య, గుడిసెపుల్లయ్య, చిలుముల సైదులు, సుందరయ్య, వెంకటేష్, దాసరి పవన్ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్నాథ్‌రెడ్డి,పదో వార్డ్ కౌన్సిలర్ గుండా ఫణికుమారి రామిరెడ్డి తదితరులు ఆదివారం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమాలు కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్,నాయకులు ఎరగని నాగన్న తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ సీఐగా రాజు, ఎస్సైగా ముత్తయ్య

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా చరమంద రాజు, ఎస్సైగా జి.ముత్తయ్య ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేసిన రామలింగారెడ్డి సూర్యాపేటకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా సీఐ చరమందరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తామన్నారు.

2.4 కిలోల గంజాయి స్వాధీనం



- ఐదుగురు నిందితుల అరెస్టు, మరొకరు పరారీ
- చిలుకూరు పోలీస్‌స్టేషన్ ఎన్‌డీపీఎస్ యాక్టు కింద కేసు నమోదు
- ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట

అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి తాగడానికి అలవాటు పడ్డ నిందితులు గంజాయిని విక్రయిస్తూ పట్టుబడ్డ సంఘటన ఆదివారం చిలుకూరు మండలంలో చోటుచేసుకుంది.ఇందుకు సంబంధించిన కేసు వివరాలను ఎస్పీ రాహుల్ హెగ్డే తన కార్యాలయంలో వివరాలను మీడియాకు వెల్లడించారు. గంజాయి త్రాగడానికి అలవాటు పడ్డ ఆరుగురు నిందితులు రెండు సంవత్సరాల నుండి డబ్బులు గంజాయిని విక్రయిస్తూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారు.ఒరిస్సా సరిహద్దులో, గుర్తుతెలియని వ్యక్తుల నుండి గంజాయిని కేజీ 4500 రూపాయలకు కొనుగోలు చేసి, సూర్యాపేట జిల్లాలో చుట్టుపక్కల గంజాయి తాగేవారికి ఎక్కువ ధరకు విక్రయిస్తూ లాభలు పొందుతున్నారు.కాగా ప్రస్తుత కేసులో పరారీలో ఉన్న ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మంగలి తండాకు చెందిన నిందితుడు సునావత్ సాయి, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు తండా కు చెందిన మరొక నిందితుడు వినోద్ కి ఫోన్ చేసి జిల్లాలోని చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి చెందిన ట్రాక్టర్ మెకానిక్ ఘనపారపు శ్రీకాంత్‌కు గంజాయి అమ్ముదామని చెప్పాడు. ఈనెల 10వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి గ్రామము మండలానికి చెందిన డ్రైవర్లు బోడ సురేష్, భూక్య అఖిల్ కుమార్, ఫోటోగ్రాఫర్ బానోతు మోహన్ తదితరులు కలిసి వారి వద్ద ఉన్న సుమారు రెండు కిలోల గంజా ప్యాకెట్లను తీసుకొని సురేష్ బైక్ పైన వినోద్ వద్దకు వెళ్లారు. అతని వద్ద ఉన్న సుమారు పావు కేజీ గాంజా తీసుకొని, మొత్తం రెండు కిలోల 436 గ్రాముల గంజాయిని తీసుకొని చిలుకూరు మండలం బేతవోలు గ్రామానికి వెళ్లి శ్రీకాంత్‌కు అమ్ముదామని పక్కా ప్రణాళికను వేసుకున్నారు. ఇద్దరు నిందితులు బైక్ పై, మిగతావారు బస్సులో బరకత్‌గూడెం స్టేజీ వద్దకు చేరుకొని అక్కడి నుండి ఆటోలో బేతవోలు గ్రామ శివారులో సాయిలి నవీన్ మామిడి తోటలోకి వెళ్లారు.అక్కడికి వచ్చిన శ్రీకాంత్ కు గంజాయి ప్యాకెట్లను ఇస్తుండగా నమ్మదగిన సమాచారంతో చిలుకూరు పోలీసులు మాటు వేసి ఐదుగురిని అదుపులోకి తీసుకొని 37 వేల రూపాయల విలువగల గంజాయిని, పల్సర్ బైకు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు.నిందితులను కోర్టులో హాజరుపర్చుతామని వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సరఫరా, వ్యాపారం చేసే, వినియోగించే వారి వివరాలు అన్ని సేకరించి రికార్డ్ చేశామని,ఇలాంటి నేరాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సిబ్బందితో పటిష్ఠమైన నిఘా ఉంచి గంజాయి సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నామని,ఇలా గంజాయి సరఫరా చేస్తూ సమాజ భద్రతకు ప్రజల ఆరోగ్యాలకు హానికలించే వారిపై పీడీయాక్ట్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు.నిందితులను పట్టుకున్న స్పెషల్ టాస్క్‌లో సీఐ రామకృష్ణారెడ్డి, చిలుకూరు ఎస్సై చల్లాశ్రీనివాస్, పోలీస్ సిబ్బంది వెంకటేశ్వర్లు, నరేష్,నగేష్, అలీముద్దీన్‌లను ఎస్పీ అభినందించారు.

ఎమ్మెల్యేను కలిసిన సేవాలాల్ కమిటీ సభ్యులు



నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలును ఆదివారం హైదరాబాదులోని తన నివాసంలో తిరుమలగిరి మండల సంత్ సేవాలాల్ మహారాజ్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఫిబ్రవరి 15న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో జరిగే సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో మండల సంత్ సేవాలాల్ కమిటీ గౌరవ అధ్యక్షులు ధరావత్ జమ్మిలాల్, అధ్యక్షులు బానోతు రాములు నాయక్, కార్యదర్శి బానోతు కిష్టు నాయక్ సభ్యులు లక్ష్మణ్‌నాయక్, హీరునాయక్,రామోజీనాయక్, భాగ్యనాయక్, మోహన్‌నాయక్, రవినాయక్, జైపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15 ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాదఉత్తంకుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ తేజావత్ సైదులునాయక్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతి ఉత్సవాలను పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్నామన్నారు ఉత్తం సలహాల మేరకు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తేజావత్త రవినాయక్, సైదులు, భాస్కర్ వెంకటేశ్వర్లు, పద్మాబాయ్, శివ, రాములు, డాక్టర్ నాగునాయక్, తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవి ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

దురాజ్‌పల్లి సమీపంలోని ఇమాంపేట సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న దగ్గుబాటి వైష్ణవి ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోని కఠినంగా శిక్షించాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ బాధ్యులు డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రంలోని రైతు బజారు అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ బాధ్యులు కొండమీద శ్రీనివాస్, విజయరామరాజు, సైదులు, రమేష్, అంబేద్కర్, మహేష్, నగేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: గురుకుల పాఠశాలల్లో విద్యార్థినుల ఆత్మహత్యలపై ప్రభుత్వం సమగ్రవిచారణ జరపాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చిప్పలపల్లి రవి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇమాంపేట సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల కళాశాల ఇంటర్మీడియట్ చదువుతున్న జిల్లాకేంద్రానికి చెందిన దగ్గుబాటి వైష్ణవి అనుమానస్పద మృతి, ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్యలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మృతుల కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఉన్నత పాఠశాల,కళాశాలలో బాలికల సమస్యలపై కౌన్సెలింగ్ కమిటీలను ఏర్పాటు చేసి, సైకియాట్రిస్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

చివ్వెంల : ఇమాంపేట గురుకుల కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం.విద్యార్థుల మరణాలపై వెంటనే విచారణ జరిపించాలని ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి భాషపంగు సునీల్ డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ వరుస ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం ఎందుకు సీరియస్ గా తీసుకోవడం లేదని ప్రశ్నించారు.ఎన్నో ఆశలతో విద్యాలయాలకు అడుగుపెడుతున్న విద్యార్థులు విగత జీవులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని వైష్ణవిని హత్య చేసినట్టుగా కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారన్నారు.సూర్యాపేట జిల్లావ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో విద్యార్థులకు భద్రత కరువైయిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థిని కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కోరారు.

సూర్యాపేట జిల్లా ఇమాంపేట ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని వైష్ణవి హాస్టల్ గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటనలో ఆ గురుకులం ప్రిన్సిపాల్‌ను వెంటనే ఉద్యోగం నుంచి తొలగించి సమగ్ర విచారణ జరిపించాలని లంబాడీ పోరాట సమితి రాష్ట కో కన్వీనర్ భిక్షంనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం దురాజ్‌పల్లిలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మృతురాలి కుటుంబానికి రూ.కోటి ఆర్థిసాయంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, పిల్లల ప్రాణాలకు గ్యారెంటీలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థను సమూల మార్పులు చేయాలని కోరారు. విద్యార్థుల మానసిక ఒత్తిడి మనోగతాన్ని పాఠశాలలో జరుగుతున్న అనేక రకాల ఇబ్బందులు.. అసౌకర్యాలను పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బాలునాయక్, సక్రునాయక్, రాంబాబు, వీరన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి



నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కారం చేయాలని సీపీఐ(ఎం) మండలం కార్యదర్శి ఎస్‌కె.యాకూబ్ అధికారులను డిమాండ్ చేశారు.ఆదివారం మండలపరిధిలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో తాగు నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామస్తులతో కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లడుతూ గ్రామం లో ఐదుబోర్లు ఉంటే రెండు మాత్రం పని చేస్తున్నాయన్నారు.మిగతా మూడు బోర్లు పనిచేయక వారం రోజులవుతున్నా అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు.ఈ విషయంపై సంబంధిత ఎంపీడీవో సంప్రదించిన ప్రయోజనం లేకపోయిందన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించని పక్షంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కుమారి బండ్ల రోషమ్మ ,సైదులు, మహేష్, రాంరెడ్డి, వెంకన్న,గోపతి వీరయ్య, సునీత, ప్రశాంత్,పాషా, కత్తార్, రమేశ్, రాంరెడ్డి, ప్రమీల, వీరస్వామి ,వెంకటనంద్యాల, పద్మ, పిండం రామస్వామి, బి.వెంకన్న, ప్రశాంత్, నరేందర్‌రెడ్డి, ప్రమీల, సునీత, సోమాచారి తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులను మూసివేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల కేంద్రంలో విచ్చలవిడిగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య డిమాండ్ చేశారు.సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండల కేంద్రంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించడం వల్ల అనేకమంది మద్యానికి అలవాటు పడి సమయ సందర్భం లేకుండా మద్యం సేవించి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.20 ఏండ్ల వయస్సు నుండి 35 ఏండ్ల వరకు అనేకమంది యువకులు చనిపోతున్నారన్నారు.వైన్‌షాప్ యజమాన్యం వైన్‌షాప్ లో ఎమ్మార్పీ రేటు ఒక క్వార్టర్ కు 150 రూపాయలు ఉండగా బెల్ట్ షాపులో 200 రూపాయలకు విక్రయిస్తున్నారన్నారు.కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం బెల్టు షాపులను మూసివేయాలని అధికారులకు సూచించినప్పటికీ సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.మామూళ్ల మత్తులో ఎక్సేంజ్ డిపార్ట్మెంట్ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. బెల్ట్ షాపుల వారు రాత్రి 12 గంటలకు పోయిన ఒంటిగంటకు పోయినా సమయం సందర్భం లేకుండా మద్యంవిక్రయించడం వల్ల ప్రజల ప్రాణాలకు హాని కలుగుతున్నదన్నారు. గడిచిన కాలంలో తిరుమలగిరి మండల కేంద్రంలో అనేకమంది యువకులు మద్యం సేవించి చనిపోయిన విషయం మనం అందరం చూస్తూనే ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి నీరుమాల యాకయ్య వనంసోమయ్య లక్ష్మీ, నిర్మల, శోభ తదితరులు పాల్గొన్నారు.

బాలలకు మంచి అడ్డా సూర్యాపేట బాల్‌భవన్



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట బాల్‌భవన్ బాలలకు మంచి అడ్డా అని నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో వున్న బాల్ భవన్‌ను సందర్శించిన ఈ టీవీ పాడుతా తీయగా ఫేం టి.రాజాబాబు అన్నారు.ఆదివారం వారు బాల్‌భవన్‌ను సందర్శించి బాలబాలికలతో ముచ్చటించారు. సంగీతంతో పాటు పలు కళలపై శిక్షణ బాల్‌భవన్ ద్వారా అందుబాటులో ఉండడం సూర్యాపేట బాల బాలికల అదృష్టమన్నారు.పాడుతా తీయగా కార్యక్రమంలో బాలుగారితో కలిసి జడ్జిగా వ్యవహరించిన సందర్భాలను గుర్తు చేస్తూ తదనంతరం పలు మెళకువలు, సూచనలు చేశారు.చిన్నారులు పాటలు పాడి అలరించారు,అనంతరం బాల్‌భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ,సిబ్బంది దాసరి ఎల్లయ్య, ఉమా,అనిల్,సాయి, వీరు నాయుడు, జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళా వేదిక అధ్యక్షుడు బుర్రి వెంకటేశ్వర్లు కలిసి రాజాబాబును ఘనంగా సన్మానించి క్లాత్ బ్యాగ్‌ను బహుమతిగా అందించారు.ఈ కార్యక్రమంలో పేరెంట్స్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష

తుంగతుర్తి : తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ప్రశాంతంగా 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలు గిరిజన సంక్షేమ,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించామని ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు నీలారాణి,వైబీ.శ్యామలత తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు 480 మంది విద్యార్థులను అలర్ట్ చేయగా, అర్హత పరీక్షకు 443 మంది విద్యార్థులు హాజరయ్యారని.37మంది విద్యార్థులు అనివార్య కారణాల వల్ల గైర్హాజరయ్యారని తెలిపారు. తమ పాఠశాలలో 92% మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో 384 మంది విద్యార్థులను అలర్ట్ చేయగా 347, మంది విద్యార్థులు ఈ రోజు పరీక్షకు హాజరయ్యారని,37 మంది విద్యార్థులు అనివార్య కారణాలవల్ల గైర్హాజులు కావడంతో తమ పాఠశాలలో 90 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు అని ప్రిన్సిపాల్ నీలారాణి తెలిపారు.సాధ్యమైనంతవరకు ఈ పరీక్షా ఫలితాలు అతి త్వరలో వెల్లడవుతాయని అన్నారు.

జడపెల్లి సుబ్బమ్మకు ఘననివాళి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

సన్‌సిటీ, జెఎస్ఆర్ గ్రూప్ అధినేత జడపల్లి నారాయణ గౌడ్ తల్లి జడపల్లి సుబ్బమ్మ సంస్మరణ దినం హైదరాబాదులోని ఎల్బీనగర్లో ఆదివారం నిర్వహించగా ఉమ్మడి నల్గొండ జిల్లా సహకార సంఘాల బ్యాంక్ చైర్మెన్ తెలంగాణ రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డమీది రవీందర్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్టా మల్లేశం, కొలుపుల హరినాథ్, చెక్కిల శ్రీనివాస్, కూతాటి అంజన్, కసట్ శ్రీనివాస్ గౌడ్, మాజీ గ్రామ సర్పంచులు దాసి సంతోష్, మొగిలి పాక రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ బీసా కృష్ణంరాజు గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు పత్తి వెంకటేష్, బద్దు నాయక్, దయ్యాల సంపత్, వెంకటేష్ గౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



గ్రామాలలో ఏర్పాటుచేసిన క్రీడా మైదానాలలో క్రీడా పరికరాలు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుగ్గ నవీన్, గడ్డం వెంకటేష్‌లు కోరారు. ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆదివారం వినతి పత్రం అందచేసి మాట్లాడారు. పేరుకే క్రీడా మైదానం ఏర్పాటు చేసింది తప్ప వాటిని పట్టించుకునే పరిస్థితులలో విఫలమైందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గ్రామీణ స్థాయి క్రీడలపై దృష్టి పెట్టి గ్రామీణ స్థాయి క్రీడలు ప్రోత్సహించి క్రీడాకారులను వెలికి తీసి వారికి ప్రభుత్వ ప్రోత్సాహం అందించాలని కోరారు. వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, మాజీ డివైఎఫ్ఐ నాయకులు మంగ వెంకటేష్ ఉన్నారు.

ఉన్నతలక్ష్యం, పట్టుదలతో ఏదైనా సాధించొచ్చు

- పద్మశ్రీ గ్రహీత సోమ్లాల్‌ను సన్మానించిన కలెక్టర్ హనుమంత్ కే జెండగే, డీసీపీ రాజేష్ చంద్ర

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ఉన్నత లక్ష్యం, పట్టుదలతో దేనినైనా సాధించవచ్చని పద్మశ్రీ గ్రహీత సోమ్లాల్‌ను సన్మానించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే, డీసీపీ రాజేష్ చంద్ర అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, భగవద్గీతను బంజారా భాషలోకి అనువాదం చేసిన కెతావత్ సోమ్లాల్ నాయక్‌కే ఆదివారం జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే, యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్ చంద్ర ఐపిఎస్ ఆకుతోటబావి తండ గ్రామ యువతల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. భువనగిరి మండలం ఆకుతోటబావితండ గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే, డీసీపీ



రాజేష్ చంద్ర ఐపిఎస్, గిరిజన సంఘాల నాయకులు, గ్రామ యువకులు తదితరులు ఆయనను, శాలువాతో సత్కరించారు. అనంతరం మెమోరియంను బహూకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జెండగే మాట్లాడుతూ.. గిరిజన గ్రామ పంచాయతీల్లో పుట్టి భగవద్గీతను బంజారా భాషలోకి అనువాదం చేసి టిటిడికీ బహుకరించిన శ్రీ కెతావత్ సోమ్లాల్ కీ పద్మశ్రీ అవార్డు రావడం సంతోషకరమని చెప్పారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఆఫీసర్ (డీసీపీ) రాజేష్ చంద్ర ఐపిఎస్ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు దక్కడం చాలా గొప్ప విషయమని, అసలు ఇలాంటి అవార్డు లభించడం ఆషామాషీ కాదని తల్లకిందులుగా తపస్సు చేసిన ఇలాంటి అవార్డు లభించదని, ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో కళాశ్రీ మెగావత్ బిక్షు నాయక్, రాష్ట్ర గిరిజన సంఘం నాయకులతో పాటు, లంబాడీ నాయకులు టీకం నాయక్, యువజన సంఘం అధ్యక్షుడు కెతావత్ తిరుపతి నాయక్, తేజావత్ కుమార్, తేజావత్ క్రిష్ణ, తేజావత్ ప్రవీణ్, కె. రాజ్ కుమార్, కెతావత్ ప్రవీణ్, శ్రీనివాస్, సంజీవ, శ్రీను, మహేష్, క్రిష్ణ, నితిన్, కుమార్, రాజు, ఉమ్లా, పాండు, ప్రతాప్ సింగ్‌లు పాల్గొన్నారు.

కొండపైకి ఆటోల అనుమతి హర్షణీయం



నవతెలంగాణ-ఆలేరుటౌను

యాదాద్రి కొండపైకి ఆటోల అనుమతికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య ప్రభుత్వంతో మాట్లాడి అనుమతించడం హర్షణీయమని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ అన్నారు. యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కొండపైకి జెండా ఊపి ఆటోలను అనుమతించిన ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని ఆదివారం యాదగిరిగుట్టలో కలిసి అభినందించారు. ఆటోలని అనుమతించడం పట్ల ఆలేరు మండల, పట్టణ ఆటో యూనియన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-భువనగిరి



సద్గురు సేవాలాల్ జయంతిని ప్రభుత్వపరంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యాదాద్రి భువనగిరి గిరిజన నాయకులు పాలా అభిషేకం చేశారు. ఆదివారం భువనగిరిలో గిరిజన నాయకులు సంత్ సద్గురు సేవాలాల్ జయంతిని నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు క్రాంతి నాయక్. రాజేందర్ నాయక్. రమేష్ నాయక్నాయక్, పట్టు నాయక్, నాయకులు శ్రీను నాయక్, ఆలేరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను నాయక్, మదు నాయక్, లాలూ నాయక్, శ్రీకాంత్ నాయక్ పాల్గోన్నారు.

ఫ్యాన్సీ, బ్యాంగిల్స్ స్టోర్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట పట్టణంలో మాజీ సర్పంచ్ బూడిద స్వామి అధ్వర్యంలో ఆదివారం సాయి సద్విన్ ఫ్యాన్సీ, బ్యాంగిల్ స్టోర్స్‌ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రొప్రైటర్ బూడిద మత్స్యగిరి, బూడిద చంద్రగిరి, పేరబోయిన నరసింహ, మున్సిపల్ చైర్మన్ సుధా హేమెందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బందరపు బిక్షపతి గౌడ్, కౌన్సిలర్ ముక్యర్ల మల్లేష్ యాదవ్, భరత్ గౌడ్, పన్నీరు భరత్, బూడిద నాగరాజు, సింహయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

మండల పరిధిలోని తూప్రాన్‌పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్షకు 360 మంది గాను 327 మంది ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. బాలురు 187 మంది బాలికలు 173 మంది హాజరయ్యారు. కేవలం 33 మంది హాజరు కాలేదని,పరీక్ష రాసిన వారు 90శాతం హాజరయ్యారని ప్రిన్సిపల్ స్వర్ణరత్నం తెలిపారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం గ్రామంలోని వీవీఆర్ గార్డెన్స్ లో ఆదివారం జరిగిన తొర్పునూరి వైష్ణవి నవీన్‌గౌడ్‌ల వివాహానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, బొబ్బిళ్ల మురళి, ఆవుల యేసు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే కుంభం



నవతెలంగాణ-వలిగొండరూరల్

గ్రామాలు సమగ్ర అభివృద్ధి సాధించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం లోతుకుంటలో 5 లక్షలు, నరసాయగూడెంలో 5 లక్షలు, అరూర్ లో 14 లక్షలు, వెంకటాపురం 20 లక్షలు, టేకులసోమారంలో 20 లక్షల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు ఐన నిధులతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం వేములకొండ గ్రామంలో పులి పల్పుల మల్లేశం నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్‌ను ప్రారంభించారు. టేకుల సోమవారం గ్రామంలో నూతనంగా నిర్మించిన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్, జెడ్పిటిసి వాకిటి పద్మా అనంత రెడ్డి, వైస్ ఎంపిపి బాథరాజు ఉమా బాల నర్సింహా, టిపిసిసి సెక్రటరీ కసుబ శ్రీనివాసరావు, ఎంపిటిసిలు పలుసం రమేష్ , కుందారపు యశోదా,పల్లెర్ల భాగ్యమ్మ పసల జ్యోతి, సామరాం రెడ్డి, నాయకులు కుంభం విద్యా సాగర్ రెడ్డి,కుంభం వెంకట పాపి రెడ్డి, చేగురి మల్లేశం, బోళ్ల శ్రీను, ఉపేందర్ బోస్, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్, గరిస రవి, కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి, కొత్త వెంకటేశం, కేశిరెడ్డి నీరజారెడ్డి, పులి పల్పుల రాములు, నారగోని పాండు, రేకల ప్రభాకర్, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, పి ఆర్ ఏ ఈ సుగుణాకర్, తదితరులు పాల్గొన్నారు.


మూడు చోట్ల కొనసాగనున్న సమ్మక్క సారలమ్మ జాతర

నవతెలంగాణ-రాజాపేట

మండలంలో ఈనెల 21వ తేదీ నుండి నాలుగు రోజుల పాటు సమ్మక్క సారలమ్మ జాతరలు మూడు చోట్ల జరగనుండగా చిన్న మేడారంలో మాత్రం డబ్బులు చెల్లిస్తేనే దర్శనాలు ఉంటాయి. మిగతా యాదాద్రి మేడారం చల్లూరు జాతరకు, లక్ష్మక్కపల్లి మేడారం జాతరకు సమ్మక్క సారలమ్మ దర్శనం కోసం ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని నిర్వాహకులు తెలిపారు. చల్లూరు లక్ష్మక్కపల్లి గ్రామాల వద్ద జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు ప్రభుత్వ అధికారులు సహకరించకపోయినా ఎలాంటి నిధులు కేటాయించకపోయినప్పటికీ దాతల సహకారం సొంత ఖర్చులతో భక్తులకై ఎలాంటి ఆర్థిక భారం మోపకుండా నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు. జాతర వద్ద ఇలాంటి దుకాణాలు ఏర్పాటు చేసుకున్నా డబ్బులు వసూలు చేయమని చల్లూరు, లక్ష్మక్కపల్లి నిర్వాహకులు చెప్పారు.

సబ్ జూనియర్ క్రీడాకారుల ఎంపిక


నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల క్రీడా మైదానంలో ఆదివారం 33వ బాల బాలికల సబ్ జూనియర్ కబడ్డి క్రీడాకారుల ఎంపిక నిర్వహించారు. సెలక్షన్స్‌కు జిల్లా నుండి బాల బాలికలు 285 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వంగపల్లి కేసరి యూత్ క్లబ్ అధ్యక్షులు రేగు బాల నరసయ్య, ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కబడ్డి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా మోత్కూరు యాదయ్య, తగ్గాపర్ ప్రధాన కార్యదర్శి కోశాధికారి గంధమాల కుమార్, సహాయ కార్యదర్శి చిందం విజయకుమార్ చంద్రకుమార్ జిత్తు నరేష్, యాట సందీప్, ప్రదీప్, ఆంజనేయులు, అనిల్, నాగ పూర్ణిమ, అనుష, దళపతి మరియు ఫ్రెండ్స్ క్లబ్బుభ్యులు పాల్గొన్నారు.

లారీ,బైకు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్



లారీ బైకు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని అక్కంపల్లి, నాతాళ్ల గూడెం గ్రామాల మధ్యన ఆదివారం చోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం నార్కట్ పల్లి మండలంలోని ఏపి లింగోటంకు చెందిన శివకుమార్ వలిగొండ మండలంలోని ఏదుళ్లగూడెంలో తన బంధువుల ఇంటికి వచ్చి తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో వలిగొండ నుండి ఎదురుగ వచ్చిన లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. అటుగా వెళుతున్న ప్రయాణికులు గమనించి 108 సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు ఘటన స్థలానికి చేరుకొని వైద్యం నిమిత్తం 108 వాహనంలో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సిబ్బంది తెలిపారు.

నిధుల కేటాయింపులో విద్యారంగంపై వివక్ష

నవతెలంగాణ-ఆలేరుటౌను

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ప్రభుత్వం విద్యా రంగానికి నిధుల కేటాయింపులో గత ప్రభుత్వాల మాదిరిగానే వివక్ష చూపిందని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. ఆలేరు పట్టణంలో ఆదివారం రాష్ట్ర బడ్జెట్ కేటాయింపు పట్ల స్పందించారు. ఫీజు రీయంబర్స్ మెంట్స్, మెస్ ఛార్జీలపై విద్యాశాఖ మంత్రికి స్పష్టత లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.8శాతం మాత్రమే కేటాయించిందన్నారు. మేనిఫెస్టోలో గురుకులాలు, కెజిబివిలు, సంక్షేమ వసతి గృహాలకు, నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు కందుల నాగరాజు, కంతి విక్రమ్, ప్రణయ్,మల్లికార్జున్,శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పట్టణకేంద్రంలోని శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల చైర్మన్ బండారు మయూర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ భీమిడి సుభాశ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లో కళాశాలలోని ద్వితీయ సంవత్సరం 2023-24 బ్యాచ్ విద్యార్థుల అన్యువల్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సాంస్కృతిక నృత్యాలు చేశారు ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.

'ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

కేంద్ర ప్రభుత్వం ఎందరో మహానుభావులకు మహా నాయకులకు భారత రత్న ఇస్తున్న వేల ఎస్సీ, ఎస్టీ,ఇతర వర్గాలకు రాజ్యాధికారాన్ని పంచి దేశంలో మొదటిసారి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కలిపించి తెలుగువారి ఖ్యాతిని ఆత్మ గౌరవాన్ని భారత దేశ నలుమూలలకు చాటి చెప్పిన మహానటులు మహానాయకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారికి కూడా భారతరత్న ఇవ్వాలి అని ఆదివారం విలేకరుల సమావేశంలో దేప శ్యాంసుందర్ ముదిరాజ్ అన్నారు. ఈ అంశాన్ని జాతీయస్థాయికి తీసుకువె ళ్ళగలిగే అవకాశం ఈ రోజున నిండుగా,మెండుగా కనబడుతోంది.ఈ బాధ్యతను భుజాలకెత్తుకుని, అందరి సంకల్పాన్ని సిద్ధింపజేసే ప్రయత్నం తప్పక జరిగి తీరగలదని త్రికరణశుద్ధిగా నమ్ముతున్నా ను.అన్ని రాజకీయ పార్టీలూ ఈ అంశాన్ని బలపరుస్తాయని కూడా నేను నమ్మడం అతిశయోక్తి కాదన్నది నా నిశ్చితాభిప్రాయం అని దేప శ్యాంసుందర్ ముదిరాజ్ అన్నారు

పద్మశాలి రాష్ట్ర అధ్యక్షుని ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలం రఘునాథపురం గ్రామ మాజీ సర్పంచ్ జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ ఆదివారం నారాయణగూడ పద్మశాలి భవన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారోత్సవం చేయుచున్న కామర్తపు మురళి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం రఘునాథపురం మాజీ సర్పంచ్ పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాడి పెల్లి శ్రవణ్ కుమార్ చిన్న గౌరాయపల్లి మాజీ ఉపసర్పంచ్ గంజి పాండురంగం పద్మశాలి కుల బాంధవులు ఆడపు సత్యనారాయణ రేగొండ వెంకటేశం నూతన అధ్యక్షునికి చేనేత శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

యువత ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలి

నవతెలంగాణ-రామన్నపేట

యువత ప్రభుత్వఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నిస్తూనే స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచుకోవాలని మత్స్య సొసైటీ అధ్యక్షులు కందుల హనుమంతు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో కనుక యువకుడు రేపాక శ్రీకాంత్ ఏర్పాటు చేసిన హరిహర పుత్ర కూల్‌డ్రింక్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి పిట్ట మత్స్యగిరి, నాయకులు భావాండ్లపల్లి బాలరాజు, ఆదినారాయణ, కందుల అంజయ్య, భైరబోయిన రమేష్, కందుల శీను, బోళ్ల వెంకన్న, రేపాక పోచమ్మ, యాట భాగ్యమ్మ ఇందిరమ్మ రాములమ్మ ఉన్నారు.

మాజీ పాలకవర్గానికి సత్కారం

నవతెలంగాణ-ఆలేరుటౌను

మండల పరిధిలోని శారజీపేట గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గ సభ్యులకు మాజీ ఎంపిటిసి రచ్చ కావ్య శ్రీరామ నరసయ్య ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణంలో శాలువాతో ఘనంగా సత్కరించి, షీల్డ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు, మాజీ ఉపసర్పంచ్ కంతి మహేందర్, మాజీ వార్డు సభ్యులు సాయికుమార్, దూడల శ్రీధర్, పసుపుల సురేష్, ఐల శారద, మురిగాడి అనిత, దూడల బాలమని,కంతి మహేంద్ర ,కో ఆప్షన్ నెంబర్ మురిగాడి అశోక్ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వికలాంగులకు ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

వికలాంగులకు ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని నెమలి కాల్వ గ్రామంలో వలిగొండ మార్కెట్ చర్చి కాలనీలో ఆదివారం ఆ సంఘం నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగులకు ఇరవై ఒక్క రకాల వైకల్యానికి సంబంధించి స్లాట్ బుకింగ్‌ను ప్రతినెలా ఒక్కరోజు మొత్తం మీసేవలో బుకింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నెమలి కాల్వ గ్రామంలో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గడ్డం సత్యనారాయణ, అధ్యక్షులుగా పిట్టల మహేందర్, ఉపాధ్యక్షులు పర్వతం జాన్, ప్రధాన కార్యదర్శి వెలిగొండ శివకుమార్, యాదమ్మ కోశాధికారి వంగాల కుమార్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు బర్ల పార్వతి, శ్యామల పాల్గొన్నారు.

'ఆదర్శ సర్పంచ్ ప్రేమలతకు అభినందనలు'

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో సీపీఐ(ఎం) తరుపున ఐదు సంవత్సరాల క్రితం సర్పంచ్‌గా గెలిచి గ్రామాన్ని అందరిసహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శవంతంగా నిలిపిన సర్పంచి ఎదునూరి ప్రేమలత మల్లేశంకు సీపీఐ(ఎం)యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరవున అభినందనలు తెలియజేస్తున్నామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) అనాజీపురం గ్రామశాఖ ఆధ్వర్యంలో సర్పంచ్ ఇంటి దగ్గర 5 సంవత్సరాల పదవిని విజయవంతంగా పూర్తి చేసి పదవి విరమణ చేసిన సందర్భంలో సర్పంచ్ ఏదునూరి ప్రేమలతను సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సర్పంచ్ భర్త ఎదునూరి మల్లేష్‌ను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహ్మ పాల్గొని మాట్లాడారు. పేద విద్యార్థులందరికీ ప్రభుత్వ విద్యను అందించడానికి స్కూలును అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి తమ నెలవారి గౌరవ వేతనం కూడా తీసుకోకుండా స్కూలు అభివృద్ధికి ఆ డబ్బులను ఖర్చు చేయడం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. రానున్న కాలంలో ప్రేమలత ప్రజా సమస్యల పరిష్కారం కోసం తగిన సలహాలు సూచనలు ఇస్తూ పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మ మాజీ సర్పంచి బొల్లెపల్లి కుమార్, గ్రామ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, ఏరియా కార్యదర్శులు ఎదునూరి వెంకటేష్, ముచ్చపతి బాలయ్య గ్రామ నాయకులు కడారి కృష్ణ, బొల్లెపల్లి కిషన్, బొల్లెపల్లి పరమేష్, పిట్టల వెంకటేశం, ఎండి అఫ్జల్, మైలారం శివ, ఎండి ముస్తఫా, గంగనబోయిన లక్ష్మి, గంగనబోయిన రాజు, తోటకూరి మల్లేశం, వెంకటస్వామిలు పాల్గొన్నారు.

మార్చి ఒకటి నుంచి టెన్త్ ప్రీఫైనల్ పరీక్షలు

- మార్చి 28 నుండి వార్షిక పరీక్షలు

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్రంలో పదోతరగతి ప్రీఫైనల్ పరీక్షలు వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. వార్షిక పరీక్షలు మార్చి 28 నుండి ప్రారంభం కానున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 9130 మంది ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షలు ఈనెల 28 నుంచి ప్రారంభం కానున్నాయి. అందుకే పదో తరగతి ప్రీఫైనల్ పరీక్షలను మధ్యాహ్నం 1.45 నుంచి సాయంత్రం 4:45 గంటల వరకు నిర్వహించనున్నారు. తొలిసారిగా ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ సబ్జెక్టులకు వేర్వేరుగా పరీక్షలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మార్చి 1న-ఫస్ట్ లాంగ్వేజ్, 2న సెకండల్ లాంగ్వేజ్, 4వ థర్డ్ లాంగ్వేజ్, 5న మ్యాథమెటిక్స్, 6న ఫిజికల్ సైన్స్, 7న బయలాజికల్ సైన్స్, 11న సోషల్ స్టడీస్ సబ్జెక్టులకు పరీక్షలు జరుగుతాయి. మొత్తం 267 ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు గాను 264 పరీక్షా కేంద్రాలను జిల్లాలో ఏర్పాటు చేశారు. జిల్లాలో 4,550 మంది బాలికలు, 4,579 బాలురు రెగ్యులర్ విద్యార్థులు ఒకరు ప్రైవేటు విద్యార్థి మొత్తము 9,130 మంది పరీక్షలు వ్రాయనున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ నాలుగు టీంలు చీఫ్ సూపరింటెంట్లు 51 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, 51 మంది తోపాటు సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశారు.

ఏర్పాట్లు పూర్తి : జిల్లా విద్యాశాఖ అధికారి కే నారాయణరెడ్డి

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు సక్రమంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిఅయ్యాయని జిల్లా విద్యాశాఖ అధికారి కె నారాయణ రెడ్డి తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షలు కు హాజరుకావాలని కోరారు. పరీక్షా కేంద్రాల ప్రధాన కార్యాలయం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద ఒక్కొక్క కేంద్ర వద్ద ఇద్దరు నుండి ఐదుగురు పోలీసులు మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారులు (డీఈవో) పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు.

కళాశాల తరలింపు అవాస్తవం.. గుట్టలోనే కళాశాల

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదాద్రి జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాలను యాదగిరిగుట్టలోనే ఏర్పాటు చేస్తామని, ప్రతిపక్షాలు వైద్య కళాశాల రద్దయిందని చెప్పి ప్రజలను తప్పుదో పట్టిస్తున్నారని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మండిపడ్డారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే వైద్య కళాశాలకు స్టాఫ్ నర్సును నియమించారని ప్రిన్సిపాల్‌ని కూడా ఓయూ వైస్ ఛాన్సలర్‌ను ఎంపిక చేశారన్నారు. జూలైలో జరిగే నీట్ ఎగ్జాం తర్వాత 50 నుండి వందమంది కొత్త విద్యార్థులు కళాశాలలో ప్రవేశాలు కూడా కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వం చేసినట్లుగా తాము పేపర్ మీద జీవోలు ఇచ్చి చేతులు దులుపుకోమని తెలిపారు. మెడికల్ కళాశాలకు కావలసిన అన్ని రకాల చర్యలు చిత్తశుద్ధితో తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు అండం సంజీవరెడ్డి ,ఎంపీపీ చీర శ్రీశైలం ,కాంగ్రెస్ నాయకులు జనగాం ఉపేందర్ రెడ్డి, ఎరుకల సుధా గుండ్లపల్లి భరత్ తదితరులు పాల్గొన్నారు. లియాదాద్రి కి కేటాయించిన నిధుల్లో 50 శాతం డబ్బులు దుర్వినియోగంలి యాదాద్రి కేటాయించిన వందల కోట్ల రూపాయల్లో సగం డబ్బులు అధికార పార్టీ నాయకులే దండుకున్నారని ఐలయ్య ఆరోపించారు ఇందులో 50 శాతం నిధులు కల్వకుంట్ల కవితకు పోగా అందులో నుండే స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి , మాజి మంత్రికి కూడా వాటాలు అందాయన్నారు.ఆర్ అండ్ బి ఈఎంసి గణపతి రెడ్డి యాదాద్రిలో భారీ అవినీతికి పాల్పడ్డారని ఇక్కడ టెండర్లన్నీ నామినేషన్ పద్ధతిన ఆయన మనుషులకే కేటాయించారన్నారు?అయనను తక్షణం సస్పెండ్ చేసి ఆయన అవినీతిపై జ్యూడి షియల్ ఎంక్వయిరీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరామన్నారు. ఇదే విషయంపై ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా కలిశామన్నారు గణపతి రెడ్డిని తొలగించే వరకు ఊరుకోమని అందరు అవినీతిని కక్కిస్తామని ఇకనుండి నిబంధనల మేరకే టెండర్లు ఉంటాయని ఆయన వివరించారు.

మెగా డీఎస్సీని వెంటనే ప్రకటించాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం

నవతెలంగాణ-రామన్నపేట

లోక్‌సభ ఎన్నికల కోడ్ రాకముందే మెగా డీఎస్సిని ప్రకటించి, కాళీ టీచర్ పోస్టులు అన్నింటిని భర్తీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ మెగా డీఎస్సీ వేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఇటీవల ప్రకటించిన డీఎస్సీకి తక్కువ పోస్టులు ఉండటంతో ఒక్కో జిల్లాలో అసలు పోస్టులే లేకపోవడంతో కేవలం 1.77లక్షల మంది మాత్రమే దరఖాస్తు



చేసుకున్నారన్నారు. ఊరికో బడి అని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ ప్రాతిపాదికన ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలన్నారు. స్కూల్ అసిస్టెంట్, వ్యాయిమ టిచర్లు, స్పెషల్ టిచర్లు, ఆర్ట్ క్రాఫ్ట్ టిచర్ పోస్టులు అన్ని ఖాళీలు భర్తీ చేయాలని, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఎక్కువ స్థాయిలో నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తే బిఎడ్ అభ్యర్థులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

విజేతకు రూ.లక్ష నగదు బహుమతి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని ధర్మోజిగూడెంలో గత పది రోజులుగా నిర్వహించిన వెస్ట్ చౌటుప్పల్ ప్రీమియం లీగ్-1 క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన వారికి మొదటి బహుమతిగా రూ.1 లక్ష, రెండవ బహుమతి రూ.50 వేలను ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. క్రికెట్ పోటీల ద్వారా యువకులు మానసిక ధృఢత్వాన్ని కలిగి ఉంటారని అన్నారు. వారితోపాటు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. ఈ పోటీలకు స్పాన్సర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్ నేతృత్వంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్ చౌటుప్పల్ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉబ్బు వెంకటయ్య, పిఎసిఎస్ ఉపాధ్యక్షులు చెన్నగోని అంజయ్య గౌడ్,మాజీ మండల అధ్యక్షులు గుండు మల్లయ్య గౌడ్,చింతల వెంకటరెడ్డి,ఎంపీటీసీలు మోగుదాల రమేష్ గౌడ్,బొబ్బిళ్ళ మురళీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నూతనకల్

నూతనకల్ జెడ్పీ ఉన్నత పాఠశాల 1991-1992 పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం మండల పరిధిలోని గుండ్లసింగారం కేడీఆర్ ఫంక్షన్‌హాల్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు.32 ఏండ్ల తర్వాత కలుసుకోవడం అభినందనీయమని అలనాటి ఉపాధ్యాయులు పేర్కొన్నారు.తోటి విద్యార్థులు గతస్మృతులను నెమరు వేసుకొని సంతోషాలను వ్యక్తం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు యల్లారెడ్డి, జాన్, మల్లయ్య, మస్తాన్, జగదీష్, దామోదర్, రామచంద్రయ్య, పూర్వవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో కోర్టు నూతన భవనం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

నవతెలంగాణ- చౌటుప్పల్

చౌటుప్పల్ లో కోర్టు నూతన భవనం, అదేవిధంగా సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం చౌటుప్పల్ లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని లీగల్ సెల్ కోఆర్డినేటర్ మక్తాల నరసింహ గౌడ్, న్యాయవాదులు యనమల నాగరాజు, తూర్పు నూరి ఈశ్వర్ గౌడ్, సంతోష్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని వారు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పబ్బు రాజు గౌడ్ , చింతల సాయిలు తదితరులు పాల్గొన్నారు.



హామీలు ఆచరణలో చిత్తశుద్ధితో అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సానుకూలంగా ఉందని, హామీలు ఆచరణలో చిత్తశుద్ధితో అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేకూర్చే విధంగా ఓటాన్ బడ్జెట్ ఉందని చెప్పారు. వాస్తవ పరిస్థితులకు దగ్గరగా ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ తయారు చేసినట్టు కనిపిస్తుందన్నారు. విద్యా, వైద్యం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తుందన్నారు. వివిధ సామాజిక వర్గాలకు అనుకూలంగా ఉండే విధంగా బడ్జెట్ ఉందని ప్రధానంగా ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్టులు నిర్లక్ష్యానికి గురయ్యాయని అనేక ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని అనేక రంగాలను విస్మరించారని గుర్తు చేశారు. అలా కాకుండా ఈ ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. జిల్లాకు చెందిన మంత్రులు సమీక్ష సమావేశాలకు చేయడమే కాకుండా జిల్లా అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. అవసరాలను గుర్తించి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. కేటాయించిన నిధులు ఆచరణలో అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు రవినాయక్, తిరుపతి రామ్మూర్తి నాయకులు పగిడోజు రామ్మూర్తి, శరాబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



యువత స్వశక్తితో ఎదగాలి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్

యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే స్వశక్తితో ఉపాధిలో రాణించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. ఆదివారం పట్టణకేంద్రంలోని 13వ వార్డులో నూతనంగా ఏర్పాటుచేసిన టీ కింగ్స్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజుగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, నాయకులు సందగల్ల సతీశ్‌గౌడ్, గుండు మల్లయ్యగౌడ్, రాచకొండ భార్గవ్, బొబ్బిళ్ల మురళి, బక్క శ్రీనాథ్, గౌస్‌పాషా, ఆవుల యేసు, ఊదరి నర్సింహా, టీ కింగ్స్ యజమాని యెడవెల్లి స్వామి పాల్గొన్నారు.



'బీర్ల ఐలయ్య అభినందన అక్షరమాల' పట్ల హర్షం

నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి మార్త వెంకటేశం, సమాజసేవకులు మార్త జయశ్రీ జగదీష్ దంపతులు స్వయంగా రచించిన "బీర్ల ఐలయ్య అభినందన అక్షరమాల" పట్ల ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హర్షం వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా మార్త బ్రదర్స్ మెమొంటోను అందించారు. అట్టి రచనను పూర్తిగా చదివి వారిని ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు చెప్పారు. ఆలేరు నియోజకవర్గ జర్నలిస్టులు, పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పెద్దలు, నాయకులు కూడా మార్త బ్రదర్స్‌ను అభినందించారు.

మహిళా విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్రకార్యదర్శి నాగరాజు

నవతెలంగాణ-నల్లగొండటౌన్

తెలంగాణ రాష్ట్రంలో మహిళలు విద్య అభివృద్ధి కోసం విద్యార్థులు ఉద్యమించాలని, అలాగే పాలక ప్రభుత్వాలు మహిళా అభివృద్ధి కోసం పాటుపడాలని వారు చదువుకునేలాగా గురుకులాలు,కేజీబీవీలు,సంక్షేమ వసతిగృహాలు అభివృద్ధి చేయాలని,నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు తెలిపారు.ఆదివారం రెండవ రోజు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ ఎస్ఎఫ్ఐ లక్ష్యాలను కల్గిన జెండాఆవిష్కరణతో ప్రారంభమైయాయి.ఎస్ఎఫ్ఐ పతాకాన్ని రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలతో జోహార్లు అర్పించారు. అనంతరం జరిగిన"తెలంగాణ రాష్ట్రం - మహిళా విద్య "అనే అంశంపై సెమినార్‌లో నాగరాజు మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసిన బోర్డు తప్ప అక్కడ ఎమి లేదని అన్నారు. యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో వీసీ లేక నిధులు లేక అభివృద్ధికి దూరంగా ఉందని తెలిపారు. అనుబంధ హస్టల్స్, ప్రభుత్వ కళాశాలల సంక్షేమ వసతిగృహాలు వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోం టున్నారని, మహిళ విద్య కోసం కనీసం బాలికల హైస్కూల్స్ నుండి కళాశాలల వరకు చిత్తశుద్ధి లేదని అన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు, దుస్తులు, తదితర సమస్యలు అలాగే పెండింగ్ ఉన్నాయని తెలిపారు.మహిళా విద్య అభివృద్ధి కావాలంటే, మహిళా సాధికారత సాధించాలంటే చదువులలో రాణించాలంటే వారిని ప్రభుత్వం అభివృద్ధి చేయాలని కోరారు.అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఈ కాలంలో గురుకులాలలో వరుస ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వాటిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మహిళలు బస్ ఉచిత ప్రయాణం కోసం తీసుకున్న పథకం ఉపయోగించుకునే విధంగా విద్యార్థినులకు తగిన బస్సు సర్వీసులు పెంచాలని కోరారు.ఈ కన్వెన్షన్‌లో రానున్న కాలంలో విద్యార్థినుల సమస్యలపై మరిన్ని పోరాటాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కన్వెన్షన్ ఈ సందర్భంగా పలు తీర్మాణాలను ఆమోదించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మమత రజినీకాంత్,శ్రీకాంత్ వర్మ, వైనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్,ఖమ్మంపాటి శంకర్, కావ్య, కుర్ర సైదానాయక్ ,లక్ష్మణ్ నాయక్, బుడిగ వెంకటేష్ ,కోరే రమేష్, రవీందర్, జగదీష్, జగన్,వీరన్న ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



ట్రస్మా కోశాధికారికి డాక్టరేట్

నవతెలంగాణ-నల్గొండటౌన్

నల్లగొండ జిల్లా ట్రాస్మా కోశాధికారి మట్ట చిన్నయ్యగౌడ్ డాక్టరేటు అవార్డు అందుకున్నారు.చందంపేట మండలం కంబాలపల్లికి చెందిన మట్ట చెన్నయ్యగౌడ్ నార్కట్‌పల్లి మండలం ఎల్లారెడ్డిగూడలో శ్రీ కృష్ణవేణి హైస్కూల్, అంజలి మట్ట ఎల్లయ్యగౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మెన్ బాధ్యతలు నిర్వహిస్తూ విద్య, సామాజిక కళారంగాలలో చేసిన నిర్విరామ కృషిని గుర్తించి ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ ఈ నెల 10న హైదరాబాదులోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన స్నాతకోత్సవంలో మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సముద్రాల వేణు గోపాలచారి చేతులమీదుగా ఈ గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు.ఈ సందర్భంగా చెన్నయ్యగౌడ్ మాట్లాడుతూ ఈ డాక్టరేట్ ప్రధానం చేసినటువంటి ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ తెలంగాణ, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ అవార్డు ప్రోత్సాహంతో మరింత బాధ్యతగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు.అదేవిధంగా వచ్చే విద్యా సంవత్సరం తల్లిదండ్రులు లేని విద్యార్థులకు తమ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్యను అందిస్తున్నట్లుపేర్కొన్నారు.



పోరాటఫలితమే హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

అయోధ్యలో శ్రీరాముని జన్మస్థానంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠాపన జరిగిన నెలలోపే నల్గొండలో శ్రీ అభ యాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన జరగడం సంతోషించ దగ్గర విషయమని కేంద్ర మంత్రి గంగవరం కిషన్ రెడ్డి అన్నారు. ఇదొక శుభదినమని 48 ఏండ్ల హిందువుల పోరాటాల ఫలితంగా కేసులు, జైలు బరించి వాళ్ల త్యాగాల ఫలితంగా నేడు 18 అడుగుల హనుమాన్ విగ్రహాన్ని ప్రతిష్ఠాపన చేసుకున్నమని పేర్కొన్నారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పాతబస్తీలో ఏర్పాటు చేసిన అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మాట్లాడారు.ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ శాశ్వత అధ్యక్షులు వెనేపల్లి లక్ష్మణ్‌రావు, అధ్యక్షులు బైరగోని రాజయ్య, ఉపా అధ్యక్షులు వీరేల్లి చంద్రశేఖర్, ఇటికాల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి బండారు ప్రసాద్, గౌరవ సలహాదారులు కంది సూర్యనారాయణ, గార్లపాటి వెంకటయ్య, నన్నూరి రామ్ రెడ్డి, కోశాధికారి చింత హరిప్రసాద్, కార్యదర్శులు గుండెబోయిన వెంకటేశ్వర్లు బొడ్డుపల్లి సతీష్ సురిగిల్ల యాదగిరి, ఊటకూరి శ్రీనివాస్, కస్పరాజు వెంకన్న, గుండెబోయిన శేఖర్, గుండెబోయిన మల్లయ్య, అభిమన్య శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



13న కేసీఆర్ భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

- ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గొరిగే సత్తయ్య

నవతెలంగాణ-చండూరు

చండూరు గట్టుపల్ మండలాలలోని వివిధ గ్రామాల నుండి ఈ నెల 13న నల్గొండలో జరిగే కేసీఆర్ బహిరంగ సభకు భారీ ఎత్తున రైతులు ప్రజలు బీఆర్ఎస్ కార్యకర్తలుతరలి వచ్చి విజయవంతం చేయాలని ఎంపీటీసీల ఫోరం చండూరు మండల అధ్యక్షులు గొరిగె సత్తయ్య కోరారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి వ్యతిరేకంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టులోని కృష్ణా జలాలను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న కృష్ణారివర్ బోర్డుకు అప్పజెప్పడంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించేందుకై కేసీఆర్ ఈనెల 13వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు నల్లగొండలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి దక్షిణ తెలంగాణ జిల్లాలోని రైతులకు ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను వివరించనున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెడుతున్నప్పటికీ పదేండ్లుగా కేసీఆర్ నాగార్జునసాగర్ ప్రాజెక్టులోని కృష్ణాజలాలను కృష్ణారివర్‌బోర్డుకు అప్పగించలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు మీటింగ్‌ల్లోనే కృష్ణా రివర్ బోర్డుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టును అప్పజెప్పడం దారుణమన్నారు.చండూరు, గట్టుపల మండలాలలోని వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున ప్రజలు,రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చి కేసీఆర్‌కు మద్దతిచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని తెలిపారు.



కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- పార్టీ నిర్ణయమే ఫైనల్
- విలేకర్ల సమావేశంలో గుత్తా అమిత్‌రెడ్డి

నవతెలంగాణ-నల్గొండటౌన్

ఈ నెల 13 న నల్గొండ లో కేసీఆర్ హాజరయ్యే చలో నల్గొండ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుత్తా అమిత్‌రెడ్డి కోరారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేఆర్ఎంబీలో జరిగిన మీటింగ్‌లలో కృష్ణాప్రాజెక్టులను కాంగ్రెస్ అప్పనంగా కేంద్రానికి అప్పజెప్పిందన్నారు.కృష్ణానది మన జిల్లాకు వరప్రదాయిని 6లక్షల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు.ఆయువు పట్టు మనకు కృష్ణా నది.. .అలాంటి కృష్ణా జలాలను కాంగ్రెస్ కేంద్రానికి అప్పజెప్పిందని ఆరోపించారు. కేసీఆర్ ఇప్పుడే పోరాటం ప్రారంభించారని నల్గొండ సభతోనే పోరాటం మొదలవుతుందని తెలిపారు. కెఆర్ఎంబీకి కృష్ణా ప్రాజెక్టులు పోతే తాగు నీటికి కూడా కటకట ఏర్పడుతుందని, మన అధీనంలో ఉంటే ఎప్పుడంటే అప్పుడు నీటిని విడుదల చేసుకున్నామని తెలిపారు. రాష్ట్ర హక్కులను కేంద్రానికి అప్పజెప్పడం దుర్మార్గపు చర్య చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకే అవాస్తవాలు మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు. కేంద్రం పదేళ్లు ఎంత ఒత్తిడి చేసిన కేసీఆర్ తలొగ్గలేదన్నారు.పార్టీ ఆదేశిస్తే నల్గొండ, భువనగిరి నియోజకవర్గ లాలల్లో ఎక్కడినుంచైన పోటీ చేస్తానని పార్టీ నిర్ణయమె ఫైనల్అని తెలిపారు.ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం,ప్రజల్లో ఉండటమే నాకు ఇష్టమన్నారు.ఈ సమావేశంలో కనగల్ జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం,అయితగాని స్వామిగౌడ్,శ్రీరామదాసు హరి కృష్ణ,నాగులవంచ వెంకటేశ్వర రావు,కంచరకుంట్ల గోపాల్‌రెడ్డి ,పజ్జుర్ సర్పంచ్ మొయిజ్,మాజీ జెడ్పీటీసీ సంజీవ,చిలకరాజు శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



16న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హాలియా

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను రాజకీయాల కతీతంగా జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు పిలుపునిచ్చారు. హాలియాలో స్థానిక సుందరయ్య భవన్లో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్లు విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే బషీర్, వెంకన్న,రేపల్లి వెంకటేశ్వర్లు కేతపల్లి సైదులు, రెడ్డిమల్ల సురేష్, వెంకటయ్య, కేశస్ యాదయ్య,సైదిరెడ్డి,పేరూరు శ్రీను సహదేవుడు వెంకన్న ఉన్నారు.

వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

మండలంలోని స్థానిక హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన యమునా ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వి. వేమన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, నిర్వాహకులు వసుకుల బక్కలయ్య, ఎంపిటిసి ఆర్ జగన్ నాయక్, లాలూ నాయక్, ఖదీర్, ఆర్ సేవ, తదితరులు పాల్గొన్నారు.



యథేచ్ఛగా మైనర్లకూ మద్యం అమ్మకాలు

నవతెలంగాణ-చింతపల్లి

మండలంలోని వెంకటేశ్వరనగర్ మాల్‌లో నిబంధనలకు విరుద్ధంగా సుప్రీంవైన్ షాపును యజమానులు ఇష్టారాజ్యంగా మైనర్లకు కూడా మద్యం అమ్ముతూ నడిపిస్తున్నారని, పర్మీషన్ లేకున్నా సిట్టింగ్ పర్మీషన్ ఉందంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంతజరుగుతున్నా. ఎక్సైజ్ అధికారుల నియమ నిబంధన మేరకు 800 మీటర్ల దూరంలో ఉండవలసి ఉండగా ఈ వైన్ షాప్ మాత్రం నాగార్జునసాగర్ హైదరాబాద్ నేషనల్ రహదారికి కూతపెట్టు దూరంలో ఉన్నాయని, గతంలో అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నటువంటి ఆగంతకులను ఫారెస్ట్ సమీపంలో ఎన్నో అసాంఘీక కార్యక్రమాలు జరిగాయని పలువురు ఆరోపిస్తున్నారు.



వైన్ షాప్‌ను ఎత్తివేయాలి: బీజేపీ దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గాదరి జంగయ్య

ఈ యొక్క వైన్ షాపును ఇక్కడి నుంచి ఎత్తివేయాలని, నాగార్జునసాగర్ హైదరాబాద్ నేషనల్ రహదారికి సమీపంలో ఉండడంతో మద్యం ప్రియులు ఇక్కడి నుంచి వచ్చి వాహనాల తోటి ప్రమాదాలు జరుగుతు న్నాయని పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదన్నారు.

పెండ్లిపత్రికలు ఇచ్చి వెళ్తూ రోడ్డు ప్రమాదంలో మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వారం రోజుల్లో తన వివాహంకు రావాలని కోరుతూ పెళ్లి పత్రిక ఇచ్చి తిరిగి ప్రయాణంలో ఇంటికి వెళుతుండగా తన వాహనం అదుపుతప్పి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై నర్ర అంతి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శనివారం రాత్రి మోత్కూరు గ్రామానికి చెందిన సకినాల శివ కుమార్ (26) బంధువు అయిన అప్పిశెట్టి నితిన్ కుమార్ ఇద్దరు కలిసి నార్కట్ పల్లికివచ్చి, సకినాల శివ కుమార్ వివాహంతోనేల 18వ తారీకున వున్నందున పెళ్లి పత్రికలను నార్కెట్ పల్లిలో తన బంధువులకు ఇచ్చి తిరిగి నార్కట్ పల్లి నుండి మోత్కూరుకు వెళ్ళుతుండగా మార్గ మధ్యలో అమ్మనబోలు గ్రామ శివారులో సకినాల శివ కుమార్ న డుపుతున్న ద్విచక్ర వాహనం- అదుపు తప్పి రోడ్డు ప్రక్కన పడగా శివ కుమార్ త లకు రక్త గాయం కాగం వెనుక కుర్చున్న అప్పిశెట్టి నితిను ఎలాంటిగాయాలు కాలేదు. గాయాలు అయిన శివను చికిత్స నిమిత్తం కామినేని హాస్పిటల్ కు1 08 అంబులెన్స్ ద్వార తరలించగా శివకుమార్‌ను చనిపోయినాడు ధ్రువీకరించారు.మృతుని అన్న సకినాల సాయికుమార్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



బీసీలను విస్మరించిన బడ్జెట్: జాజుల

నవతెలంగాణ-మిర్యాలగూడ

జనాభాలో సగానికి పైగా ఉన్న ఉన్న బీసీలకు రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ నిన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.2,75,891 లక్షల బడ్జెట్లో 50 శాతం పైగా ఉన్న బీసీలకు కేవలం 8 వేల కోట్లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు.బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని కోరారు.

ఎమ్మెల్యేకు ఘనసన్మానం

నవతెలంగాణ-చింతపల్లి

సంత్ శ్రీ సేవలాల్ మహా జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రభుత్వం దృష్టికి వెళ్లి సహకరించినందుకు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్‌ను ఎస్టీ సెల్ మండలనాయకులు ఆదివారం సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన మారుమూల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నేనావత్ బాలు నాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.



మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు అవివేకానికి నిదర్శనం

- రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఆయన అవివేకానికి నిదర్శనమని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఈనెల 13న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు.ఎప్పుడు ఏమిమాట్లాడతావో తెలియని నీకు.. శ్రీశైలం సొరంగ మార్గానికి అనువుగాని టెక్నాలజీ ఉపయోగించి సంవత్సరాల తరబడి పని జరిగే విదంగాఒప్పందం చేసుకుంది కాంగ్రెస్ పార్టీ హయంలోనేనిఇప్పుడు తప్పు కేసీఆర్ మీదకు నెట్టివేయడమేమిటని విమర్శించారు. ఇక నీ మాయ మాటలు నమ్మి ఓట్లేసిన జనం నిన్ను ఛీదరించుకొనే రోజు దగ్గరలోనే ఉన్నదని, అవగాహన లేకుండా ప్రధాని మోదీకి కృష్ణా ప్రాజెక్టులను అప్పజెప్పారని పేర్కొన్నారు.ఇందువల్ల కృష్ణా బేసిన్‌లోని తెలంగాణ రైతులు తీవ్రంగా నష్ట పోతారని, ఈ విషయమై రైతులను జాగృత పరచడానికి నల్లగొండలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తే అడ్డంకులు సృష్టించడానికి ప్రయత్నిస్తే తొక్కుకుంటూ వెళ్తామన్నారు.20 ఏండ్లు ఎమ్మెల్యేగా నల్లగొండను అభివృద్ధి చేయలేపోయిన నీవు ఏ మొహం పెట్టుకొని కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు.'నీవు చేయలేని అభివృద్ధి పనులను.. భూపాల్‌రెడ్డి స్వల్ప వ్యవదిలోనే చేసి చూపించారని, మెడికల్ కాలేజ్, ఐటీ టవర్, నాగార్జున కళాశాల పునర్నిర్మాణం, విశాలమైన రోడ్లు... ఇలా రూ.1300 కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశారని' తెలిపారు. ఇకనైనా మాయమాటలు. మోసపు చేతలు మానుకుని.. నల్లగొండ అభివృద్ధి పై దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి,సీనియర్ నాయకులు సింగం రామ్మోహన్ ,పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సందినేని జనార్దన్‌రావు,మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | ఫిబ్రవరి 12, 2024 | www.navatelangana.com

పిల్లల మనోవికాసానికి కథలు దోహదం

నల్లగొండటౌన్ : పిల్లల మనోవికాసానికి కథలు ఎంతగానో దోహదపడతాయని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత చొక్కాపు వెంకటరమణ అన్నారు. ఆదివారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో బాల సాహిత్య పరిషత్తు, మాచిరాజు బాల సాహిత్య పీఠము సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రాసిన బంతిపూలు, బహుమతి బాలల పుస్తకాలను రేవూరి అనంత పద్మనాభరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ కథలు చదవడం వల్ల విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందుతాయని అందుకుగాను పాఠశాల గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. బాల సాహిత్యం విద్యార్థులకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వసుంధర దంపతులు, దాసరి వెంకటరమణ, మాచిరాజు కామేశ్వరరావు, ఉండ్రాళ్ల రాజేశం, సమ్మెట ఉమాదేవి, అమరవాది నీరజ, పెందోటవెంకటేశ్వర్లు, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వస్రాంనాయక్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నూతనకల్

మండలపరిధిలోని బక్కహేమ్లతండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ నాగునాయక్ తాత పాతులోతు వస్రాంనాయక్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. తెలంగాణ ఉద్యమ కారుడు ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ మృతుని మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. మృతునికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో ఆ ఫౌండేషన్ మండల నాయకులు ఎర్రోజు కృష్ణ, తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు గుగులోతు జయపాల్‌నాయక్, మద్దిరాల యూత్ అధ్యక్షులు సుమన్‌నాయక్, బద్రి, ప్రతాప్, గ్రామ శాఖ అధ్యక్షులు రతన్ సింగ్, జలెందేర్, నాగు, శ్రీకాంత్, చంద్రశేఖర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యలకు కేంద్రాలుగా గురుకులాలు



• ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ఆత్మహత్య కేంద్రాలుగా గురుకులాలు మారుతున్నాయని, ఇమాంపేట ఎస్సీ గురుకులాలో ఆత్మహత్య చేసుకున్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని వైష్ణవి మృతి పట్ల సమగ్ర విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ ఎస్ఎఫ్ఐ గర్ల్స్ జిల్లా నాయకురాలు జయంతి, నందిని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట మండలంలోని ఇమాంపేట ఎస్సీ గురుకుల పాఠశాల ముందు జిల్లాకేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి మృతి పట్ల చాలా అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఫెయిర్‌వెల్ పార్టీలో చాలా యాక్టివ్‌గా పాల్గొన్న విద్యార్థిని, శనివారం సాయంత్రం వారి కుటుంబసభ్యులతో కూడా ఫోన్‌లో మాట్లాడిందన్నారు. అంతలోనే ఆత్మహత్య చేసుకోవడం విచారకరమన్నారు. విద్యార్థిని ఆత్మహత్య చేసుకోగానే తల్లిదండ్రులకు కానీ పోలీసుల గానీ సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వాస్పత్రికి తరలించడం ఏంటని ప్రశ్నించారు. పాఠశాలలో జరుగుతున్న సమస్యల మీద వైష్ణవి పలు సందర్భాల్లో ప్రశ్నించిందన్నారు. వాటిని సిబ్బంది మనస్సులో పెట్టుకున్నారనే సందేహాలు లేవనెత్తుతున్నాయన్నారు. గురుకులాలు తరచూ ఆత్మహత్యలు జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థులు రాలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌సీఓ, డీసీఓలు, గురుకులాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడంలో విఫలమయ్యారన్నారు. ఏసీ గదులను విడిచి ఒక్కరూ కూడా గురుకులాలను సందర్శించడం లేదన్నారు. విద్యార్థినుల ఆత్మహత్యలు అధికారుల నిర్లక్ష్యమే కారణమన్నారు. వైష్ణవి కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్‌చేశారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్ అక్రమ అరెస్టు

విద్యార్థిని వైష్ణవి మృతి పట్ల సమగ్ర విచారణ చేయాలని కోరుతూ శాంతియుతంగా పాఠశాల గేటు ముందు ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్, నాయకులను అక్రమంగా అరెస్టు చేసి చివ్వెంల పోలీస్‌స్టేషన్ కు తరలించారు. స్టేషన్‌లో పోలీసులు నాయకుల పట్ల దుర్భాషలాడడాన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ విషయంపై ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అక్కనపల్లి వినయ్, తాళ్లవినయ్, అఖిల, వనిత, సౌజనయ్య, గోపి, అజయ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్‌లో... ఇమాంపేట సాంఘిక సంక్షేమ బాలికల కళాశాలలో ఇంటర్ సెకండియర్ దగ్గుపాటి వైష్ణవి మృతి, విద్యార్థినిల ఆత్మహత్యలపై వెంటనే ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. ఆదివారం ఇమాంపేట సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల వైష్ణవి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జరిగిన ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడారు. నిన్న జరిగిన కళాశాల ఫెయిర్‌వెల్‌డేలో యాక్టివ్‌గా పాల్గొన్న వైష్ణవి అదే రోజు రాత్రి 9 గంటల సమయంలో అకస్మాత్తుగా మృతి చెందడం అనుమానాలను కలిగిస్తుందన్నారు. వైష్ణవిని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తీసుకువచ్చిన కళాశాల ప్రిన్సిపాల్, హాస్టల్ సిబ్బంది తల్లిదండ్రులకు కనీస సమాచారమివ్వకుండా అక్కడి నుంచి వెళ్లిపోవడం మరిన్ని అనుమానాలు రేకెత్తించే విధంగా ఉందన్నారు. వైష్ణవి మృతదేహాన్ని అనాథలహాస్పిటల్‌లో పడి వేసి ప్రిన్సిపాల్, హాస్టల్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా కళాశాల, హాస్టల్ సిబ్బంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారకులవుతున్నారని తెలిపారు. కళాశాల, హాస్టల్ సిబ్బందిని, ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాదివెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ఎల్గూరి గోవింద్, ప్రజాసంఘాల నాయకులు ఎల్గూరి జ్యోతి, మేకనబోయిన సైదమ్మ, మామిడి సుందరయ్య, శ్రీకాంత్, సుధాకర్, విద్యార్థుల వైష్ణవి తల్లిదండ్రులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో... గురుకులాలు వసతి గృహాల్లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి మేఖన బోయిన సైదమ్మ అన్నారు. ఇమాంపేట సాంఘీక సంక్షేమ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని వైష్ణవి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటనాస్థలాన్ని ఆమె సందర్శించారు. మృతురాలి తల్లిదండ్రులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ గత వారం కింద హాస్టల్‌లో ఆహారం సరిగ్గా అందడం లేదని, బియ్యంలో రాళ్లు, పురుగులు వస్తున్నాయని తల్లిదండ్రులకు చెప్పిందన్నారు. దీంతో ఆమె తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌కు ఫోన్ చేసి ఆహారం విషయమై అడిగారన్నారు. ఈవిషయాన్ని మనస్సులో పెట్టుకుని విద్యార్థిని వేధించడంతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. వెంటనే ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ, లక్ష్మమ్మ, మంగమ్మ, మమతా, సంధ్య, కవిత, వెంకటమ్మ పాల్గొన్నారు.

వైష్ణవి ఆత్మహత్యకు కారణమైన వారిని శిక్షించాలి
బీఎస్పీ అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

సూర్యాపేట జిల్లా ఇమాంపేట సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో ఆత్మహత్యకు పాల్పడ్డ దగ్గుపాటి వైష్ణవి మృతదేహాన్ని సూర్యాపేట ప్రభుత్వ



ఏరియాహాస్పిటల్‌లో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ పరిశీలించారు. అనంతరం సూర్యాపేట మండలం ఇమాంపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించి వైష్ణవి తల్లిదండ్రులు, బంధువులకు మద్దతుగా కలిసి రోడ్డుపై బైఠాయించారు. అనంతరం జరిగిన ధర్నానుద్దేశించి ఆయన పార్టీ రాష్ట్ర నాయకులు వట్టెజానయ్యయాదవ్‌తో కలిసి మాట్లాడారు. భువనగిరి ఎస్సీ బాలికల వసతి గృహంలో ఆత్మహత్యలకు పాల్పడిన భవ్య, వైష్ణవిల శవాలకు తడి ఆరకముందే సూర్యాపేట ఎస్సీ బాలికల గురుకులంలో ఇంటర్ సెకండియర్ చదువుతున్న దగ్గుపాటి వైష్ణవి ఆత్మహత్యకు పాల్పాడడం బాధాకరమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఆరు గ్యారంటీల మాట దేవుడెరుగు కానీ దయచేసి మా బిడ్డల ప్రాణాలకైనా గ్యారంటీ ఇవ్వండని కోరారు. మృతురాలి కుటుంబానికి ఎక్స్‌గ్రేషియాతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆత్మహత్యలకు నిరసనగా రేపు హైదరాబాద్‌లోని సంక్షేమ భవన్ ముందు మహాధర్నా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు అభినందనీయం



• ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో (ఫ్రెండ్స్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆనంద్ ఐ ఇన్స్టిట్యూట్ హబ్సిగూడ వారిచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించిన ఎఫ్ఎస్‌సిఏ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను సత్కరించారు. వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి పరీక్షలు చేయించుకోగా 14 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని డాక్టర్లు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సిఏ అధ్యక్షులు కొండూరు బాలరాజు, ఎంపీపీ నూతి రమేష్, జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, ఎంపిటిసిలు పల్సం రమేష్, కుందారపు యశోద, కొమురయ్య పల్లెర్ల భాగ్యమ్మ రాజు, ఎఫ్ ఎస్ సి ఏ గౌరవ సలహాదారులు పబ్బు ఉపేందర్ బోస్, ఐటిపాముల సత్యనారాయణ, సుంకి వెంకటేశం, కొండూరు భాస్కర్, ప్రభాకర్, స్వామిరాజు, కాసుల వెంకన్న, యానాల సత్యనారాయణ రెడ్డి, కూర శ్రీను, పిట్టల రాజు, మురళి, రమేష్ కాసుల మధు, జగన్మోహన్, పాలకూర వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

సమగ్రంగా విచారణ చేస్తున్నాం

• అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సూర్యాపేట జిల్లా ఇమాంపేట గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని వైష్ణవి ఆత్మహత్య చేసుకోవడంపై కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఆదేశాల మేరకు సమగ్ర విచారణ చేస్తున్నామని అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి తెలిపారు. విచారణ అధికారిగా నియమించబడ్డ ఆయన ఆదివారం కళాశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ కేసు పై పోలీస్ శాఖ ద్వారా ఎఫ్.ఐ. ఆర్ చేసి ఇన్వెస్టిగేషన్ చేపట్టడం జరుగుతుందని, అలాగే వైష్ణవి పేరెంట్స్ తో మాట్లాడడం జరిగిందని, కళాశాల ప్రిన్సిపాల్ పైచేసిన ఆరోపణలపై విచారణ చేపట్టి విచారణలో దోషులుగా తేలితే చర్యలు తీసుకుంటామన్నారు. సమగ్ర నివేదిక అందిన వెంటనే ఉద్యోగం, ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని చేసిన డిమాండ్లను ప్రభుత్వానికి అందచేసి తగు న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో డీఎస్పీ నాగభూషణం, ఆర్డీఓ కృష్ణయ్య, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-బొమ్మలరామరం

కృష్ణానది జలాల్లో తెలంగాణ రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు ధీరావత్ బాల్ సింగ్ నాయక్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ సాయికుమార్, యూత్ అధ్యక్షులు సంగి పరుశురాం, ధీరావత్ సురేష్ నాయక్, నరేష్ నరేష్ పాల్గొన్నారు.

సీపీఐ, ఏఐటీయూసీ పోరాటాల ఫలితమే

కొండపైకి ఆటోల అనుమతి

• ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

నవతెలంగాణ-భువనగిరి



గత రెండు సంవత్సరాలుగా సీపీఐ, ఏఐటీయూసీ పోరాటాల ఫలితమే యాదగిరిగుట్ట కొండపైకి ఆటోలకు అనుమతి లభించిందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ తెలిపారు. ఆదివారం యాదగిరిగుట్ట కొండపైకి ఆటోలను అనుమతించడంపై ఏఐటీయూసీ ఆటో యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడారు. కొండపైకి తీసుకు వెళ్లడానికి పూర్తిగా సహకారం అందించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి తెలిపారు. అలాగే ఈ ఉద్యమానికి సహకరించిన సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, ఏఐటీయూసీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.ఎస్ బోస్, ఆటో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బి వెంకటేశం కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు ఉన్నారు.

ఎంపీడీవోల ఎన్నికల బదిలీలు

• ఉమ్మడి జిల్లాలో 55 మందికి స్థానచలనం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది కేంద్ర ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌తో సమన్వయంగా పనిచేస్తూ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో మూడు సంవత్సరాలు పైబడి విధులు నిర్వహిస్తున్న మండల పరిషత్ అభివృద్ధి అధికారులను బదిలీలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ఎంపీడీవోల భారీ బదిలీలు చేపట్టారు. 13వ తేదీ బదిలీ చేయబడ్డ జిల్లాలో రిపోర్ట్ చేయాలని పీఆర్‌అండ్ ఆర్ఈ కమిషనర్ అనితా రామచంద్రన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీఓల బదిలీలు మల్టీజోన్ విధానంతో నిర్వహిస్తున్నడంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా బదిలీల ప్రక్రియ మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా భారీగా బదిలీలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఎండిఓ లకు జిల్లాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

ఉమ్మడి జిల్లాలో 55 మందికి స్థానచలనం

నల్లగొండ ,సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలలో మొత్తం 55 మంది ఎంపీడీవోలకు స్థానచలనం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. నల్లగొండ జిల్లాలో 28 మందికి సూర్యాపేట జిల్లాలో 14 మందికి భువనగిరి యాదాద్రి జిల్లాలో 13 మందికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎంపీడీవోల ఎన్నికల బదిలీలు

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు ఉన్నాయి. భువనగిరి పార్లమెంట్ స్థానం యాదాద్రి జిల్లాతో పాటు నల్లగొండ జిల్లా సగానికంటే ఎక్కువ భాగం ఇందులో ఉంది. అదేవిధంగా నల్లగొండ పార్లమెంట్ స్థానం నల్లగొండ జిల్లాతో పాటు సూర్యాపేట జిల్లా గ్రామాలు సైతం నల్లగొండ పార్లమెంట్ పరిధిలోకి వస్తున్నాయి. ఎంపీడీవో లకు ఎన్నికల అధికారులుగా విధులు నిర్వహించాల్సి ఉండగా ఎన్నికల బదిలీలు చేపట్టారు..

ఎంపీడీఓల టెన్షన్..టెన్షన్

మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ఇప్పటివరకు రాష్ట్రస్థాయి ఎన్నికలు జరిగినప్పటికీ ఏ లాంటి బదిలీలు జరగకపోవడంతో పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రస్థాయిలో సాధారణ బదిలీలను చేపట్టాలని ఎంపీడీవోల రాష్ట్ర సంఘం అధికారులకు కోరినప్పటికీ ఎలక్షన్ కమిషన్ నిబంధలను అమలు చేస్తూ స్థాన చలనం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలకు కేటాయించిన ఎంపీడీవోలకు ఆయా జిల్లా కలెక్టర్లు నేరుగా మండలాలను అలర్ట్ చేయనున్నారు. దీంతో ఎవరికి ఎక్కడికి బదిలీ చేస్తారో ఏ మండలానికి బదిలీ అవుతాం... ఏ మండలంలో చేయాల్సి వస్తుందోనని ఎంపీడీవోలు టెన్షన్ టెన్షన్ పడుతున్నారు.



కలెక్టరేట్ ముందు ధర్నా జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్గొండటౌన్

పొదుపు సంఘాల మహిళల సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహించనున్నట్టు ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. ఆదివారం నల్లగొండ పట్టణంలోని ఐదో వార్డ్ ఇందిరమ్మ కాలనీలో పొదుపుసంఘాలసభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించి మాట్లాడారు. పొదుపు సంఘాల మహిళలు పైసా పైసా కూడబెట్టి దినదినం అభివృద్ధి చెందాలని ప్రయత్నాలు చేస్తుంటే బ్యాంకులో బలవంతంగా డిపాజిట్లు చేయించడం ఏమిటని ? వెంటనే డిపాజిట్లు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు పావులా వడ్డీ రుణాలు ఇవ్వకపోగా అధిక వడ్డీ వసూలు చేస్తున్నారన్నారు. మహిళలను లక్షాధికారులను చేస్తామన్న ప్రభుత్వాలు పొదుపుసంఘాల మహిళల సమస్యలు పట్టించుకోవడంలేదన్నారు. ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పొదుపు మహిళల పిల్లలకు స్కాలర్‌షిప్ సౌకర్యం గతంలో ఇచ్చేదని, నేడది లేదని స్కాలర్‌షిప్ మంజూరు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సమ భావన సంఘాలకు బిల్డింగ్ లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, వార్డులలోనూ ఆధ్వర్యంలో సంఘాల మహిళలపై సమగ్ర సర్వే నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వాజిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి భూతం అరుణకుమారి, ఈరమ్మ సుశీల, సాలమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం

• మోదీరాందేవ్ యాదవ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్



బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారని గాంధీ చౌరస్తా వద్ద నిరసన తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని తీవ్ర అన్యాయం చేసిందని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ అన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటన్ బడ్జెట్లో విద్యా రంగానికి కేవలం 7.8 అంటే 21389 నిధులు కేటాయించడం అన్యాయమన్నారు. గతంతో పోలిస్తే 1.3 నిధులు మాత్రమే ఎక్కువ కేటాయించారన్నారు. విద్యార్థి సమస్యలను పరిష్కరించడానికి బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 15 నుండి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గొలుసుల మధు, మల్లయ్య, విద్యారత్నం, క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు, శ్రీహరి, లింగస్వామి, సుధాకర్ పాల్గొన్నారు.

సీఐటీయూ జాతీయ సమ్మెను విజయవంతం చేయాలి



• ఇతర రాష్ట్రాల కార్మికులను కోరిన ఎండి పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని ఎస్ లింగోటం గ్రామంలో జియో ఫాస్ట్ కంపెనీ ముందు కార్మికులకు ఆదివారం దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ హిందీ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్న కాంట్రాక్టు క్యాజువల్ డైలీ వే జ కార్మికులకు 12 గంటలకు పని చేయించుకుని తక్కువ వేతనం రూ.10 వేల నుండి రూ.13 వేల వరకు ఇస్తున్నారన్నారు. కార్మిక సమస్యలపై ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మిక లోకం సమ్మెను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు కార్మికులు పాల్గొన్నారు.

మాదారం వాసికి గ్రూప్ 4 ఫలితాలలో..

రాష్ట్ర స్థాయిలో 75, జిల్లా స్థాయి లో 3 వ ర్యాంకు

నవతెలంగాణ-శాలిగౌరారం

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్ ఫోర్ ఫలితాల్లో శాలిగౌరారం మండలం మాధవరం కలాన్ కి చెందిన జేరిపోతుల సంతోష్‌కుమార్ రాష్ట్ర స్థాయిలో 75 వ ర్యాంకు, నల్లగొండ జిల్లా స్థాయిలో మూడవ ర్యాంకు సాధించి జిల్లాకు వన్నెతెచ్చాడు. బాసర ట్రిబుల్ ఐటీలో బీటెక్, జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో ఎంటెక్ పూర్తి చేసిన జేరిపోతుల సంతోష్, ఎస్ఐ కి రాసి మెరిట్ మార్కులు వచ్చినా రన్నింగ్ మిస్ అయ్యింది. రైల్వేలో అసిస్టెంట్ లోకో పైలట్‌కి రాసి సెలక్ట్ ఐనా కంటిచూపు సమస్యతో వచ్చిన ఉద్యోగాన్ని కోల్పోవడం జరిగింది. అయినా కుంగి పోకుండా పట్టుదలతో ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలనే సంకల్పంతో కష్టపడి చదివాడు. ఈ క్రమంలోనే అతను గ్రూప్ 4 పరీక్ష రాయగా అత్యుత్తమ ప్రతిభతో 203.59 మార్కులు సంపాదించి రాష్ట్ర స్థాయి లో 75 వ ర్యాంకు, నల్లగొండ జిల్లా స్థాయిలో 3 వ ర్యాంక్ సాధించాడు. మట్టి లో మాణిక్యం లాగా పేదింటి నుంచి మెరిసిన ఆనిముత్యం అని ఈ సందర్భంగా సంతోష్‌ను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు, మిత్రులకు, గ్రామ ప్రజలకు ముఖ్యంగా గౌడ్‌హాస్టల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



టాలెంట్ టెస్ట్‌లో శ్రీసాయి ప్రశాంతి విద్యార్థుల హవా


నవతెలంగాణ-భువనగిరిరూరల్



ఇంటర్ డిస్ట్రిక్ట్ అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో భువనగిరి శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ విద్యార్థులు సీనియర్ విభాగంలో మొదటి బహుమతిని, జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. ఆదివారం జనగాం జిల్లా కేంద్రంలోని సాన్ మరియా హైస్కూల్‌లో జరిగిన ఇంటర్ డిస్ట్రిక్ట్ అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌లో శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ ఐదవ తరగతి కి చెందిన కొత్తపల్లి సాయి విఘ్నేష్, జూనియర్ విభాగంలో అశుతోష్ ద్వితీయ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, అబాకస్ మ్యాథ్స్ టీచర్ కొడారి కళ్యాణిలను ప్రిన్సిపాల్ తోటకూరి యాదయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వం ఎడ్యుటెక్ సొల్యూషన్స్ బాధ్యులు ప్రమోద్, ప్రశాంత్, వాసవి, శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ ఉపాధ్యాయులు ప్రమీల, మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

13న చలో నల్గొండ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



ఈనెల 13న జరిగే ఛలో నల్లగొండ సభకు రైతులు, కార్యకర్తలు తరలి వచ్చి విజయ వంతం చేయాలని ఆర్మూరు మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కోరారు. ఆదివారం తిరుమలగిరిలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలోవారు మాట్లాడారు. నీటిపారుదల శాఖ గురించి అవగాహన లేని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉండడం బాధాకరమని, ఓటుకు నోటు దొంగ సీఎం రేవంత్‌రెడ్డి అంటూ విమర్శించారు. నల్లగొండలో కేసీఆర్ సభను అడ్డుకుంటాం అంటున్న కోమటిరెడ్డి బ్రదర్స్ ఖబర్దార్...నల్లగొండ జిల్లా కేసీఆర్ అడ్డా....నల్లగొండ జోకర్ బ్రదర్స్... కోమటిరెడ్డి బ్రదర్స్.అని ఎద్దేవా చేశారు. నీళ్ల కోసం తెలంగాణ ఉద్యమం చేశాం, మళ్లీ మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు బడ్జెట్లో నిధుల కేటాయింపులు లేవనీ తెలిపారు..అమలుకానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం. మీద ఈనెల 13న జరిగే సభను జయప్రదం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రజాక్, ఎంపీపీ స్నేహలత, మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్, పీఏసీఎస్ చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, కల్లట్లపల్లి శోభన్, ఉప్పలయ్య, తీగుళ్ల నాగార్జున, తీగుళ్ల శ్రీనివాస్, యాదగిరి పాల్గొన్నారు.

లక్ష్మీనర్సింహాస్వామి ప్రమాద బీమా

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆదివారం జైశ్రీరామ్ కమిటీ ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి ఉచిత ప్రమాద బీమాను పలువురికి పంపిణీ చేశారు. ఆధార్ కార్డు ద్వారా పలువురి పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జై శ్రీరామ్ కమిటీ సభ్యులు, బీమగాని సంతోష్, తేరాల నరసింహులు, తేరాల శంకర్, మిట్టపల్లి ఎల్లేష్, భాష్యం రంగాచారి, పెద్ద శంకరయ్య గద్దం సందీప్, వాసం కిషోర్ పాల్గొన్నారు.



రూ.లక్ష విలువైన స్ట్రీట్ లైట్ల ఏర్పాటు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల పరిధిలోని రాఘవపురం గ్రామంలో ఆదివారం ఎంపీ నిధుల నుండి మంజూరు అయిన ఒక లక్ష రూపాయల విలువైన వీధిలైట్లను ఎంపీటీసీ ఆరె ప్రశాంత్ ఆధ్వర్యంలో గ్రామంలో వీధి వీధిన విద్యుత్తు పోల్స్ పై సిబ్బందిచే ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుంగ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మేకల ఉపేందర్, మాజీ ఎంపిటిసి నెమలి రాజయ్య, మాజీ వార్డు సభ్యులు బండ శ్రీశైలం, శివ, సాంబరాజు, గ్రామస్తులు గడప మల్లయ్య, సత్తయ్య, మల్లారు మల్లయ్య, క్రాంతి, కృష్ణ హరి,పద్మారావు, శ్రీను, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ బొందుగులకు ఘననివాళి

నవతెలంగాణ-రాజాపేట

మండల పరిధిలోని బొందుగుల గ్రామంలో ఆదివారం మాజీ జిల్లా పరిషత్తు చైర్మెన్, మాజీ మదర్ డైరీ చైర్మన్, మాజీ ఆల్డా చైర్మన్ బొందుగుల నరసింహారెడ్డి ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పించారు. బొందుగుల నరసింహారెడ్డి విగ్రహానికి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, బంధువులు, జర్నలిస్టులు, ఆప్తులు పూలమాలలు వేసి నారికేల సమర్పణ చేసి సేవలను కొనియాడారు. అజాతశత్రువుగా కొనసాగిన బొందుగుల నరసింహారెడ్డి ఆదర్శప్రాయుడని, ఆయన సేవలు వెలకట్టలేని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మసిరెడ్డి సురేందర్ రెడ్డి, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేశ పాల్గొన్నారు.

బెల్టుషాపులు నిర్వహిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు


నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని గానుగుపల్లి గ్రామంలో ఒకటి, మహమ్మదాపురం గ్రామంలో రెండు అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపులపై విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి మూడు షాపుల నుండి అక్రమంగా నిల్వ ఉంచిన 18.4 లీటర్ల స్వదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకుని ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి సంవత్సరం పాటు బైండోవర్ చేసినట్లు నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి.లచ్చిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కంకణాల

నవతెలంగాణ-చింతపల్లి

ఆదివారం చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల బిజె గార్డెన్‌లో జరిగిన కురంపల్లి గ్రామానికి చెందిన చెవిటి నిరంజన్ నవ్యల వివాహానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తనవెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూల యాదయ్య, చంటి, తదితరులు పాల్గొన్నారు.



బీఏసీ కమిటీకి బీర్ల ఐలయ్య ఎంపిక పట్ల హర్షం

నవతెలంగాణ-ఆలేరుటౌను

తెలంగాణ అసెంబ్లీ సలహా కమిటీ (బీఏసి) సభ్యునిగా రాష్ట్ర ప్రభుత్వ విప్పు, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నియమితుల అవడంపట్ల, కొలనుపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె సోమిరెడ్డి ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో సుమారు 50 వేల మెజార్టీతో గెలుపొంది, ప్రభుత్వ విప్ పదవిని పొంది, సేవలు అందిస్తున్న ఐలయ్య మరొక గొప్ప బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పగించడం అభినందనీయమన్నారు. ఆలేరు ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. శాసనసభలో ప్రజా ప్రయోజనాల కొరకు ఐలయ్య సమర్థవంతంగా మాట్లాడడం ప్రశంసనీయమన్నారు.

చిరస్మణీయుడు ధనియాకుల గురవయ్య

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



చిరస్మణీయుడు ధనియాకుల గురవయ్య సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ధనియాకుల గురవయ్య జ్ఞాపకార్థం నిర్మించిన బస్‌షెల్టర్‌లో గురవయ్య 25వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురవయ్య పాలేరుగా ఉంటూ రాత్రి సమయంలో వయోజన విద్యలో కొద్దిగా చదువుకొని పాలేర్లు, నిరుపేదల సమస్యలపై నిరంతరం పాలకులతో భూస్వాములతో పోరాడుతూ ప్రజాదరణ పొందాడన్నారు. గురవయ్య క్రమశిక్షణను చూసిన సీపీఐ(ఎం) హైకమాండ్ ఆయన్ను పార్టీలో చేర్చుకుందన్నారు.ఆయన గ్రామస్థాయి నుంచి అంచలంచెలుగా ఎదిగి సూర్యాపేట తుంగతుర్తి ఉమ్మడి డివిజన్ల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడన్నారు. దీంతో ఆయన పార్టీని బలోపేతం చేసి ఈ రెండు డివిజన్లలో పార్టీ ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, సర్పంచులను అధిక స్థానాలు గెలిపించుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రత్యర్థిపై బ్యాంకు డైరెక్టర్ గా ఆయన గెలుపొందడమే కాక, ఆయన భార్య లక్ష్మమ్మను ఉమ్మడి నాగులపాటి అన్నారం గ్రామ సర్పంచ్‌గా గెలిపించుకున్న ఘనత ఆయనకు దక్కిందన్నారు. దీంతోపాటు సింగల్ విండో చైర్మెన్లు,విద్య కమిటీ చైర్మెన్లను అధిక శాతం గెలిపించుకుని పార్టీ రాష్ట్ర కమిటీచే ప్రశంసలు అందుకున్న ఘనత ఆయనకు ఉందన్నారు. ఇదంతా చూసిన ఆనాటి కాంగ్రెస్ ప్రత్యర్థులు గురవయ్యతో మనుగడ సాధించలేమని కుట్ర పన్ని 1999 ఫిబ్రవరి 11న సూర్యాపేటలో ఒంటరిగా వెళ్తున్న గురవయ్యను మాటేసి వేట కొడవళ్ళు, కత్తులు, గొడ్డళ్లతో నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. గురవయ్య జీవితం ఎంతోమందికి ఆదర్శమన్నారు.ఈసందర్భంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజలు గురవయ్య చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, గురవయ్య కుమారులు ధనియాకుల వెంకటేశ్వర్లు, ధనియాకుల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి ఆయితబోయిన సత్యనారాయణగౌడ్, సీనియర్ నాయకులు ముదిగొండ వీరస్వామి, శౌర్యాల జానయ్యచారి, మాజీ లిఫ్ట్ చైర్మెన్ ధనియాకుల సత్యనారాయణ, మీసాల లచ్చయ్య, నకరికంటి వెంకటేశ్వర్లు, సతీష్, రమేష్, రాంబాబు, భిక్షం, రవియాదవ్, ఆరవస్వామి, కార్తీక్, సురేష్, ఈదయ్య అభిలాష్, ఉప్పయ్య నర్సయ్య నాగరాజు, సత్యం, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

అమర గాయకుడు ఘంటసాల చిరస్మరణీయుడు

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

తెలుగు సినీ మినీలాకాశంలో నిత్యం ప్రకాశించే ధ్రువతార మధుర గాయకులు ఘంటసాల అని జాతీయ సినీ విమర్శ ఉత్తమ పురస్కార గ్రహీత డాక్టర్ ఎం పురుషోత్తమాచార్య అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్



భవన్లో విశ్వం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఘంటసాల గానామృత సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు. డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో పురుషోత్తమాచార్యులు మాట్లాడుతూ విశ్వం ఫౌండేషన్ వ్యవస్థాపకులైన దాసోజు సోదరులు తమ తండ్రి విశ్వవిజ్ఞానాచారి స్మారకార్థం ఇంత గొప్ప సంగీత సభను నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఉపాధ్యాయుడిగా గాయకుడిగా వైద్యుడిగా విశ్వవిజ్ఞానాచారి సేవలను పలువురు వక్తలు కొనియాడారు. సభలో పలువురు గాయకులు ఆలపించిన ఘంటసాల మధుర గీతాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ బాధ్యులు దాసోజు శ్రీనివాస్, జ్ఞానేశ్వర చారి, శ్రవణ్, రవికుమార్, రఘువీర్ ప్రతాప్, పున్న అంజయ్య , పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య అద్దంకి లక్ష్మయ్య, దాసోజు యాదగిరి, నాసోజు లక్ష్మమ్మ, సురేష్ గుప్తా, బండారు శంకర్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, చింతోజు మల్లికార్జున చారి, దీకొండ వెంకటేశ్వర్లు, కత్తుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



చెకుముఖి టాలెంట్ టెస్టులో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

జనగామ జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి జనవిజ్ఞాన వేదిక చెకుమికి టాలెంట్ టెస్టులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బకల్ వాడి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గవర్నమెంట్ స్కూల్ భాగంలో మూడవ బహుమతి తీసుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానో పాధ్యాయులు కరుణాకర్ రెడ్డి ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల గైడ్ టీచర్‌గా కట్ల మధుసూదన్ పేరెంటు కె బాల సైదులు ఉన్నారు.



వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఫంక్షన్‌హాల్లో పలుచోట్ల జరిగినటువంటి వివాహ వేడుకల్లో మరియు చిన్నారుల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై వధూవరులను, చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి బొడ్డుపల్లి సైదులు, బోడ యాదయ్య, ఇస్లావత్ శంకర్ నాయక్ , రవి నాయక్, మహేందర్, ఖదీర్ ,సేవ, కార్తీక్, రమేష్ పాల్గొన్నారు.

అశోక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలో అశోక్ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుల్లగట్టు అశోక్ కుమార్ తల్లి గుల్లగట్టు విజయమ్మ మాట్లాడారు. కడుపునిండా భోజనం లేక ఒక్క పూట భోజనం కోసం పరితపిస్తున్న వారికోసం మన వంతుగా చేయూతనివ్వాలని సంకల్పంతో ఈ అన్నదానం చేసినట్టు తెలిపారు. అదేవిధంగా అశోక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ భూతం అరుణకుమారి మాట్లాడుతూ మా తమ్ముడు జ్ఞాపకార్థంగా పట్టణంలో అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం నిరుపేదలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, జంగాల నాగమణి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.